జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -63 | శనివారం 16 -12-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

8లో గుంటూరు కారం సినిమా పాట రగడ

2లో

ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్‌లో మంటలు

- మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్‌లే విలన్లు
- మండిపడ్డ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి
- వారి వల్లనే పార్టీ భ్రష్టు పట్టిందని వ్యాఖ్య
- తన ఓటమికి కారకులను వదిలేది లేదన్న శంకర్ నాయక్

పదేళ్ల నిర్బంధం నుంచి తెలంగాణ విముక్తి

గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం వెల్లడి

ఉభయ సభలను ఉద్దేశించి తమిళసై ప్రసంగం

- వందరోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు
- ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తాం
- ఆరునెలల్లోనే ఉద్యోగాల భర్తీకి చర్యలు
- మెగా డిఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీ
- ఆర్థిక వ్యవస్థాను గాడిలో పెడతాం
- శాఖలవారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తాం
- తొమ్మిదన్నరేళ్లలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారు
- అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా పాలన

హైదరాబాద్,డిసెంబర్15 **జనవాహిని**
పదేళ్ల నిర్బంధ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని గవర్నర్ తమిళిసై అన్నారు. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రంగంలో దీనిని ప్రస్తావించారు. ప్రజాకవి కాళోజీ కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మార్పు ఫలాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తొందర్లోనే అమలు చేస్తామని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. దివాళా తీసిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడి పెడుతూనే సంక్షేమ పథకాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.

అలాగే రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అభిందనలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలని

- మిగతా 2లో పేజీలో

అంగన్‌వాడీల జీతాల పెంపు ఉత్తిదేనా

2లో

- మాట నిలబెట్టుకోవడం అంటే ఇదేనా
- జగన్ తీరుపై మండిపడ్డ జనసేనాని పవన్

వివరాలు 2లో

వచ్చే నెల నుంచే 3వేల పెన్షన్

- ఆరోగ్యశ్రీలో పరిమితి 25లక్షలకు పెంపు
- విశాఖలోని 4 కారిడార్లలో మెట్రో నిర్మాణం
- వైద్య కళాశాలల్లో నెఫ్రాలజీ, న్యూరాలజీ విభాగాల ఏర్పాటు
- ఈ విభాగాల్లో 287 పోస్టుల భర్తీకి కేబినేట్ గ్రీన్ సిగ్నల్
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

గడువుకన్నా ముందుగానే అసెంబ్లీ ఎన్నికలు

- షెడ్యూల్ కన్నా 20 ముందుకు వచ్చే ఛాన్స్
- కేబినేట్ భేటీలో సిఎం జగన్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో

ఫ్రాన్స్ ప్రతినిధులతో ఐటి మంత్రి శ్రీధర్ బాబు భేటీ

హైదరాబాద్‌లో పెట్టుబడులకు ఆహ్వానం

హైదరాబాద్,డిసెంబర్15 **జనవాహిని**
:ఫ్రెంచ్ కంపెనీ మెరియో సిఇవో రెమి ప్లెనెట్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం శుక్రవారం పరిశ్రమలు, ఎ÷ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో భేటీ అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన హెచ్‌సి రోబోటిక్స్ సౌజన్యంతో సాయుధ దళాల కోసం అధునాతన గింబాల్స్ ను తయారు చేసేందుకు రూపొందించిన ప్రణాళికను ప్రతినిధి బృందం మంత్రికి వివరించారు.

భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేయబోతున్న ప్రత్యేకమైన ప్రాజెక్టుకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు వారం రోజుల పాటు భారతదేశ పర్యటనకు వచ్చిన ఈ బృందం రక్షణ మంత్రిత్వ శాఖ, ఇతర రక్షణ సంస్థల ఉన్నతాధికారులను కలిసి వారి ప్రణాళికలను వివరించారు. ఎయిర్ ఫోర్స్ చీఫ్, వెస్టర్న్ నేవల్ కమాండ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ లను సందర్శించారు. హెచ్‌సి రోబోటిక్స్ బృందంలో సిఇవో వెంకట్ చుండి, డైరెక్టర్ డాక్టర్ రాధాకిషోర్ ఉన్నారు. ఫ్రెంచ్ బృందంలో మిస్టర్ మాథ్యూ డెస్కోర్స్, టెక్నికల్ మేనేజర్ ,నోయెమీ లాన్సియన్, సేల్స్ మేనేజర్ ఉన్నారు.

పోలీస్ నియామకాలు వెంటనే చేపట్టండి

- హోంగార్డుల నియామకాలు చేయాలి
- అధికారులకు సి.ఎం. రేవంత్ రెడ్డి సూచ

2లో

ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

- నేరుగా నందినగర్ ఇంటికి చేరిక
- దిష్టితీసి ఇంట్లోకి తీసుకెళ్లిన కుటుంబ భ్యులు
- వెంటవచ్చిన కెటిఆర్ తదిరులు
- కెసిఆర్ భద్రతను కుదించిన ప్రభుత్వం

- మిగతా 2లో పేజీలో

హైదరాబాద్,డిసెంబర్15**జనవాహిని**
: బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యశోద ఆస్పత్రి నుంచి శుక్రవారం ఉదయం డిశ్చార్జ్ అయ్యారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్.. నేరుగా బంజారాహిల్స్ నంది నగర్‌లోని తన సొంతింటికి వెళ్లారు. ఆయనకు ఇంటివద్ద గుమ్మడికాయతో

దవదిశ లేకుండా గవర్నర్ ప్రసంగం

- ఆరు గ్యారెంటీలకు కానరాని ప్రణాళిక
- రూట్ మ్యాప్ లేకుండా కాంగ్రెస్ తీరు
- ఇప్పుడే తెలంగాణ విముక్తి అన్నట్లు చెప్పడం దారుణం
- గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధాలమయం

2లో మిగతా

హైదరాబాద్,డిసెంబర్15**జనవాహిని**నూ**యూస్** తెలంగాణ సాధించిన ప్రగతిని పక్కన పెట్టి గవర్నర్ ప్రసంగం చేశారని అందులో కొత్తదనం లేదని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ఎటువంటి ప్రణాళిక గవర్నర్ ప్రసంగంలో లేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన రూట్ మ్యాప్ గవర్నర్ ప్రసంగంలో లేదు. అది ఉంటే బాగుండేదని, కానీ



గవర్నర్ చేత ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని అసత్యాలను చెప్పించిందని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన అనం తరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కడియం శ్రీహ

పదేళ్ల నిర్బంధం నుంచి తెలంగాణ విముక్తి

(మొదటి పేజీ (తరువాయి)

కోరుతున్నా. ప్రజాసేవలో విజయం సాధించాలని కొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నానని గవర్నర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో విద్యుత్ సంస్థలు రూ.81,516 కోట్లు అప్పుల్లో ఉందన్నారు. 50 వేల 275 కోట్ల నష్టంలో విద్యుత్ సంస్థ కొనసాగుతుందని... పౌరసరఫరాల శాఖ 56 వేల కోట్లు అప్పుల్లో ఉందన్నారు. దాడి తప్పిన ఆర్థిక వ్యవస్థపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్వరలో శాఖల వారీగా శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు చెప్పారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్ళల్లో చాలా సంస్థలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు వ్యక్తుల కోసం పని చేసాయని తెలిపారు. కార్యనిర్వాహక వ్యవస్థలో విలువలను పునరుద్ధరిస్తా మని చెప్పారు. హైదరాబాద్‌లో ఇచ్చిన యువ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని గవర్నర్ ప్రసంగంలో చెప్పించింది ప్రభుత్వం. యువతకు తాము ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి వచ్చే ఆరు నెలల్లో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకున్న టీఎస్పీఎస్సీ వ్యవస్థ ప్రక్షాళనకు ఇప్పటికే కార్యచరణ ప్రారంభించామని గవర్నర్ అన్నారు. ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీకి చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా తమ ప్రభుత్వం సమాన దృష్టితో చూస్తుందన్నారు. అనిచివేతకు, వివక్షకు గురైన ప్రతి వర్గానికి తమ ప్రభుత్వంలో స్థానం ఉంటుందన్నారు. గ్రామీణ అభివృద్ధిలో గత ప్రభుత్వం ప్రచారానికే పరిమితం అయ్యిందన్నారు. ప్రతి గ్రామ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని హామీ ఇచ్చామని.. కార్యచరణ రూపొందిస్తామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషి చేస్తాం. ప్రజా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజావాణి చేపట్టాం. కొత్త ప్రభుత్వం ప్రయాణం ప్రజాసేవకు అంకితం కావాలని కోరుకుంటున్నాను. రైతులు, యువత, మహిళలకు ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీలు ప్రకటించాం. హామీలకు చట్టబద్ధత కల్పించే దస్త్రంపై తొలి సంతకం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతిమాటకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేశాం. వచ్చే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలుకు కార్యాచరణ రూపొందిస్తు న్నాం. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల ఆరోగ్య భద్రత.. మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రస్తుత అవసరాలకు తగినట్లు తీర్చిదిద్దాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచాం. ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రకటించిన అన్ని డిక్లరేషన్లు అమలు చేస్తాం. అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవభృతి ఇస్తాం. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తాం. రూ. 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుంది. అసైన్డ్, పోడు భూములకు త్వరలోనే పట్టాల పంపిణీ చేపడుతాం అని గవర్నర్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా యువతకు మేం ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చుతాం అని గవర్నర్ స్పష్టం చేశారు. ఏడాది లోపు మా ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తుందని, ఆరు నెలల్లో మెగా డీఎస్సీ నిర్వహించి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. రైతులు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ, యువత, అమరవీరుల కుటుంబాలు, ఉద్యమ కారులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులు ఇలా ప్రతీ వర్గాన్ని పరిగణనలోకి తీసుకుని సంక్షేమం, అభివృద్ధి కార్యాచరణ ఉంటుంది. యువత జాబ్ క్యాలెండర్ విషయంలో చెప్పిన మాట ప్రకారం కార్యాచరణ ఉంటుందని గవర్నర్ స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎక్కువ వ్యతిరేకత రావడానికి కారణమైన ఉద్యోగ నోటిఫికేషన్లు. సంక్షేమ కార్యక్రమాల్లో ఆదర్శంగా ఉంటున్నామని చెప్పుకున్న పాలకులు ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టలేకపోయారు. అందుకే ఆ ప్రభుత్వంపై ఎక్కువ వ్యతిరేకత వచ్చింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెప్పినట్టుగానే నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నట్టు గవర్నర్ ప్రసంగంలో తెలియజేసింది. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో ఎక్కడ దుబారా జరిగిందో కనిపెట్టే పనిలో యంత్రాంగం ఉందని వివరించారు. ప్రజలపై భారం మోపకుండానే సంక్షేమ పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం మాటల కంటే చేతల్లో ఎక్కువ చూపిస్తుందని భవిష్యత్‌లో ఆ మార్పు ప్రజలే గమనిస్తారని కూడా గవర్నర్ స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ శనివారానికి వాయిదా పడింది.

వచ్చే నెల నుంచే 3వేల పెన్షన్

అమరావతి,డిసెంబర్15 పెన్షనర్లకు ఏపీ ప్రభుత్వంశుభవార్త తెలిపింది. వచ్చే జనవరి నుంచి సామాజిక పెన్షన్లు రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఎం జగన్ అధ్యక్షతన శుక్రవారం కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం 45 అంశాలపై చర్చించిన ఏపీ కేబినెట్.. పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఆరోగ్య శ్రీలో చికిత్స పరిమితి రూ.25 లక్షల పెంపునకు ఆమోదం తెలిపింది. జనవరిలో వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల అమలు చేయనున్నట్లు పేర్కొంది. 'మిగ్ జాం' తుపాను నష్ట పరిహారం అందించేందుకు ఆమోదం తెలిపింది. విశాఖ లైట్ మెట్రో ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం, అలాగే విశాఖలోని 4 కారిడార్లలో మెట్రో నిర్మాణానికి ఆమోదం తెలిపింది. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతకు మంత్రివర్గం ఆమోదం లభించింది. కేబినేట్ వివరాలను మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వెల్లడించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో సంస్కరణల కు ఆమోదం ఇచ్చింది. వైద్య కళాశాలల్లో నెఫ్రాలజీ, న్యూరాలజీ విభాగాల ఏర్పాటుకు ఆమోదం, అలాగే ఈ విభాగాల్లో 287 పోస్టుల భర్తీకి కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శ్రీకాకుళం, కాకినాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం వైద్య కళాశాలల్లో అంకాలజీ విభాగం ఏర్పాటుకు నిర్ణయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ సీసీ టీవీ సర్వైలెన్స్ ప్రాజెక్టుతో పాటు వివిధ జిల్లాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ల ఏర్పాటు కోసం రూ.552 కోట్ల రుణ సేకరణకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో పేదలకు రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యం ఆమోదిస్తూనే.. 90 శాతం కుటుంబాలకు ఆరోగ్య శ్రీ సేవలు అందనున్నాయని వెల్లడించారు. ఈ నెల 18 నుంచి ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేస్తారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీపై విస్తృతంగా అవగామన కల్పించాలని సీఎం జగన్ ఆదేశించారు.

గడువుకన్నా ముందుగానే
అసెంబ్లీ ఎన్నికలు

అమరావతి,డిసెంబర్15 ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల గురించి సీఎం జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు నిర్దేశిత సమయం కంటే 15 నుంచి 20 రోజుల ముందుగానే జరుగుతాయని అన్నారు. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సీఎం జగన్ మంత్రులతో ఈ వ్యాఖ్యలు చేశారు. కాస్త ముందుగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని.. కాబట్టి, ఎన్నికలకు అందరూ పూర్తిగా రెడీగా ఉండాలని అన్నట్లు తెలిసింది. మన పార్టీ ఎన్నికలకు పూర్తి సన్నద్ధంగా ఉందని, అయినప్పటికీ మంత్రులు క్షేత్ర స్థాయిలో మరింత సమర్థంగా పని చేయాలని సీఎం నిర్దేశించారు. గతంలో కంటే 20 రోజుల ముందుగానే ఎన్నికల షెడ్యూల్ విడుదల కావొచ్చని సీఎం అన్నారు. ఈ మేరకు కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాస్త ముందుగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని.. అయినా ఎన్నికలకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని మంత్రులతో వ్యాఖ్యానించారు. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు.. వాటికి కొమ్ము కాస్తున్న మీడియా సంస్థలు చేసే విష ప్రచారాలను తేలికగా తీసుకోవద్దని మంత్రులకు చెప్పినట్లు తెలుస్తోంది. ఈనాడు, యెల్లో మీడియాలో జరిగే ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలని మంత్రులకు సీఎం జగన్ సూచించారు. ఇకపోతే ఫిబ్రవరి నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరగవచ్చునన్న ఊహాగానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలకు రెడీ అయిపోతున్నాయి. ఇప్పటికే ఏపీ సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు ఎన్నికలు ఫిబ్రవరి నెలలో ఉండవచ్చునని తమ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన నేతలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీల జీతాల పెంపు ఉత్తిదేనా

అమరావతి,డిసెంబర్15 అంగన్‌వాడీలకు జీతుల పెంచుతానన్న జగన్ మాటతప్పారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. వారు ఆందోళన చేస్తున్నా పట్టింపు లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు పొరుగు రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని ప్రతిపక్ష నేతగా హామీలు ఇచ్చారని.. కానీ అధికారంలోకి వచ్చాక వెయ్యి రూపాయలు తక్కువ వేతనాలు ఇవ్వడాన్ని ఏమనాలని, మాట తప్పడం అంటే ఇదే అని మండిపడ్డారు. ఈ విషయాన్నే గుర్తు చేసి నిరసన తెలియచేస్తుంటే వేధింపులకు గురి చేయడం పాలకుల నైజాన్ని తెలియచేస్తోందన్నారు.

అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలుకొట్టి పంచనామాలు చేస్తామని చిరుద్యోగులను బెదిరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న 52 వేల అంగన్వాడీ కేంద్రాల్లో లక్ష మందికిపైగా మహిళలు కార్యకర్తలుగా, హెల్పర్లుగా నామ మాత్రపు వేతనాలకే పని చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ విధానాన్ని వీరికి వర్తింపచేయాలన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు జనసేన పార్టీ మద్దతు ప్రకటిస్తుందన్నారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు.

దవదిశ లేకుండా గవర్నర్ ప్రసంగం

(మొదటి పేజీ (తరువాయి)

మాట్లాడారు. తోటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి ఎంచుకున్న మార్గం ఏమిటో చెప్పలేదన్నారు. అబద్దాలను చెప్పించడం తగదన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అభివృద్ధికి ఎంచుకున్న మార్గమేమిటో, పంథా ఏమిటో అన్నది గవర్నర్ ప్రసంగంలో కానరాలేదన్నారు. గవర్నర్ ప్రసంగం అంతా కాంగ్రెస్ మేనిఫెస్టో చదివినట్టుగా ఉందన్నారు. పదేళ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని విస్మరించారని, తిరోగమన దిశలో తెలంగాణ ఉన్నట్టు చెప్పే ప్రయత్నం చేశారని కడియం అన్నారు. నీతి ఆయోగ్ ప్రశంసలు, కేంద్ర ప్రభుత్వ అవార్డులను విస్మరించారని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్, ఐటీ ఎగుమతుల్లో సాధించిన ప్రగతిని గవర్నర్ చెప్పడం మరచిపోయారని ఆయన అన్నారు. నిరంతర విద్యుత్‌ను ఎవరూ కాదనలేరని అన్నారు. తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తి అయింది అని గవర్నర్ చెప్పడం సరికాదన్నారు. ఆమె స్థాయికి తగదన్నారు. గవర్నర్ అబద్దాలు చెప్పడం దురదృష్ట కరమని కడియం అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నారని, 2014 లోనే తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తం అయ్యిందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తారో చెప్పలేదని, దళిత బంధు ప్రస్తావన లేదని, రైతుల పంటలకు బోనస్ గురించి మాట్లాడ లేదన్నారు. కాంగ్రెస్ హామీల నుంచి పలాయన వాదం పాటించేలా గవర్నర్ ప్రసంగం ఉందని ఆయన అన్నారు. గవర్నర్ గతంలో మాట్లాడింది, ఇప్పుడు మాట్లాడింది సమీక్ష చేసుకోవాలని కడియం సూచించారు. గవర్నర్ ప్రసంగం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చదివినట్లు ఉంది. గత పది సంవత్సరాలుగా తెలంగాణ తిరోగమనంలో ఉన్నట్లు గవర్నర్ ప్రసంగం ఉంది. కానీ జాతీయ స్థాయిలో అనేక తెలంగాణ అవార్డులు అందుకున్నది గవర్నర్ మరిచిపోయారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను తలదన్ని తెలంగాణ వరి ఉత్పత్తిలో ముందు నిలిచింది. తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది నిజం కాదా? ఐటీ ఉత్పత్తులు, ఎగుమతుల్లో హైదరాబాద్ బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించింది అని శ్రీహరి తెలిపారు.

ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

(మొదటి పేజీ (తరువాయి)

దిష్టితీసి ఇంట్లోకి తీసుకుని వెళ్లారు. కేసీఆర్ వెంట కేటీఆర్, హరీశ్‌రావు ఉన్నారు. హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ కారణంగా కేసీఆర్ యశోద ఆస్పత్రిలో వారం రోజుల పాటు ఉన్నారు. చికిత్స అనంతరం కేసీఆర్ కోలుకోవడంతో.. వైద్యులు శుక్రవారం డిశ్చార్జ్ చేశారు. మరో నాలుగైదు వారాల పాటు కేసీఆర్ విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ నెల 8వ తేదీన రాత్రి కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలో కాలు జారి కింద పడిన సంగతి తెలిసిందే. దీంతో కేసీఆర్‌ను కుటుంబ సభ్యులు సోమాజి గూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. 9వ తేదీన కేసీఆర్ హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ నిర్వహించారు. ఆ తర్వాత కేసీఆర్‌ను వాకర్ సాయంతో వైద్యులు నడిపించారు. తుంటి మార్పిడి విజయవంతం కావడం, మరుసటి రోజునే ఆయన వాకర్ సాయంతో నడవడం, ఆరోగ్యం కుదుటపడడంతో డిశ్చార్జి చేయాలని వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. డిశ్చార్జి తర్వాత కేసీఆర్ హైదరాబాద్ నందినగర్‌లోని తన పాత ఇంటికి వెళ్లారు. కేసీఆర్ డిశ్చార్జి అవుతారని తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు నందినగర్‌లోని పాత ఇంట్లో ఆయన ఉండడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. వైద్య సేవల కోసం తరచూ ఆస్పత్రికి వెళ్లేందుకు ఇబ్బంది కలగకుండా దగ్గరగా ఉంటుందని.. నందినగర్‌లోని ఇంట్లోనే ఉండాలని కేసీఆర్ నిర్ణయించు కున్నారని సమాచారం. అయితే తనను పరామర్శించేందుకు ఎవరూ రావద్దని ఆస్పత్రిలో ఉండగానే కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. ఇక ఆస్పత్రిలో ఉన్న కేసీఆర్‌ను రాజకీయ, సినీ ప్రముఖులు పరామర్శించిన సంగతి తెలిసిందే. ఇదిలావుంటే మాజీ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రభుత్వం భద్రతను కుదించింది. ఆయనకు వై కేటగిరి' భద్రతను ప్రభుత్వం కేటాయించింది. మాజీ మంత్రులకు 2ప్లస్ 2 భద్రతను పోలీస్ శాఖ కేటాయించింది. మాజీ ఎమ్మెల్యేలకు పూర్తిగా భద్రత తొలగించింది. వారికి కేటాయించిన గన్‌మెన్లను పోలీసు ఉన్నతాధికారులు వెనక్కి పిలిపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎవరెవరికి భద్రత అవసరమనే అంశంపై.. ఉన్నతాధికారులతో సమీక్షించి అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇంటెలిజెన్స్ నివేదిక మేరకు గన్‌మెన్లను పోలీసు శాఖ కేటాయించనుంది.

పోలీస్ నియామకాలు వెంటనే చేపట్టండి

హైదరాబాద్,డిసెంబర్15 :పోలీస్ నియామక పక్రియను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలపై డా.బీ.ఆర్ . అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవీ గుప్తా, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాస రావు, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎ.ఎం. రిజ్వి, సి.ఎం ఓ అధికారులు శివధర్ రెడ్డి, శేషాద్రి, షా-నవాజ్ కాసీం, ఆర్థిక శాఖా కార్యదర్శి శ్రీదేవి, నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'ఉద్యోగ నియామ కాలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

. నియామకాల పక్రియలో ఉన్న లోటుపాట్లు, వాటిని వాటిని అధిగమించే అంశాలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని అధికారులను సి.ఎం ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఉద్యోగ నియామకాలపై కూడా నివేదిక ఇవ్వాలని కోరారు. సాధ్యమై నంత త్వరగా పోలీస్ ఉద్యోగ నియామకాల పక్రియను పూర్తి చేయాలని అన్నారు. పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు కోరుకొండ స్కూల్ మాదిరి రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. విధి నిర్వహణలో తీవ్ర పని ఒత్తిడి, ఎక్కువ సమయం విధులు నిర్వహించే పోలీస్, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపే అంశంపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. పోలీస్ ఉన్నతాధికారుల నుండి కానిస్టేబుల్ వరకు, ఆర్టీసీలో ఉన్నతాధికారుల నుండి కండక్టర్, క్రింది స్థాయి ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొం దించాలన్నారు. కోరు కొండ సైనిక్ స్కూల్ మాదిరిగా ఈ పాఠశాల ఉండాలన్నారు. ఉత్తర, దక్షణ తెలంగాణా లో ఈ పాఠశాలలు ఏర్పాటు చేసేందుకై తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖలో గత ఏడెనిమి దేళ్ళుగా హోమ్ గార్డుల నియామకాలు లేవని, పోలీస్ శాఖలో మరింత సమర్థవం తంగా సేవలు ఉపయోగిం చుకునేందుకై వెంటనే హోమ్ గార్డుల నియామకాలను చేపట్టాలని ఆర్థిక,వైద్య అవసరాలు తీరేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు హోమ్ గార్డుల సేవలను మరింత విస్తృత స్థాయిలో ఉపయోగిం చుకోవాలని సూచించారు.

లోక్‌సభ భద్రతా వైఫల్యం

- కీలక నిందితుడు లలిత్ ఝా లొంగుబాటు

న్యూఢిల్లీ,డిసెంబర్15: లోక్‌సభలో భద్రతా వైఫల్య ఘటనలో ఆరో వ్యక్తి, కీలక నిందితుడు అయిన లలిత్ ఝా లొంగిపోయినట్లు ఢిల్లీ పోలీసులు శుక్రవారం తెలిపారు. అతనికి కోర్టు ఏడు రోజుల పోలీస్ కస్టడీ విధించినట్లు ప్రకటించారు. గురువారం రాత్రి లలిత్ లంగిపోయాడని, అతనిని 15 రోజుల పాటు కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. బీహార్‌కి చెందిన లలిత్ ఝా కోల్‌కతాలో టీచర్‌గా పనిచేస్తున్నారని అన్నారు. సహోద్యోగులు, పొరుగువారు అతను శాంతంగా ఉండే వ్యక్తిగా పేర్కొన్నారని అన్నారు. రెండేళ్ల క్రితం కోల్‌కతా నుండి వెళ్లిపోయినట్లు తెలిపారు. ప్రముఖ స్వాతంత్య పోరాట యోధుడు భగత్ సింగ్‌ను చూసి లలిత్ ప్రేరణ పొందాడని అన్నారు. పార్లమెంట్ వెలుపల పొగను వదులుతున్న దృశ్యాలను వీడియో తీశారని, వాటిని అతని సన్నిహితుడు, ఎన్‌జిఓ వ్యవస్థాపకుడు నీలాకాష్ ఎయిచ్‌కు పంపారని తెలిపారు. ఈ వీడియోలు మీడియాలో వచ్చేవిధంగా చూడాలని లలిత్ కోరినట్లు వెల్లడించారు.బుధవారం నాటి ఘటనకు సంబంధించి అరెస్టు చేసిన ఐదుగురు నిందితులపై పోలీసులు చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం (ఉపా) కింద కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. నిందితులు డి.మనోరంజన్, సాగర్, అమోల్ షిండే, నీలందేవిలను బుధవారం అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడు విశాల్‌ను గురుగ్రామ్‌లో అరెస్ట్ చేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్‌లో మంటలు

వరంగల్,డిసెంబర్15 ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ అంతర్గ విద్వేషాలు భగ్గుమన్నాయి. తనను సొంతపార్టీ నేతలే కొందరు పనిగట్టుకుని ఓడించారని మహబూబాబాద్ మాజీ ఎమ్ఎల్యే శంకర్ నాయక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇకపోతే మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లకారణంగా జిల్లాలో బిఆర్ఎస్ భ్రష్టు పట్టిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పుడు ఈ వ్యవహారం జిల్లాలో కలకలం రేపుతోంది. శుక్రవారం తక్కళ్లపల్లి మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్ ఆత్మగౌరవం ఉన్న జిల్లా అని అన్నారు. ఎర్రబెల్లి, సత్యవతికి మంత్రి పదవులు ఇస్తే ఉద్యమకారులు బాధ పడ్డారని తెలిపారు. తెలంగాణ వాదం, ఉద్యమం తెలియని వారికి మంత్రి పదవి ఇస్తే ఎట్లా అని ప్రశ్నించారు. అధినేత వాస్తవాలు వినే అవకాశం ఇస్తే ఎవరైనా వాస్తవాలు చెబుతారన్నారు. వాస్తవాలు చెప్పే వారు బయట, జోకుడు గాల్లు లోపల ఉంటే ఎలా వాస్తవాలు తెలుస్తాయని నిలదీశారు. ఖమ్మంలో ప్రతిసారి బయట గెలిచిన వారిని పార్టీలోకి తెచ్చుకుంటే నేతలు గ్రూపులుగా విడిపోయారన్నారు. ఎర్రబెల్లిని మంచి లీడర్ అంటే ప్రజలు ఉరికించి కొడతారని వ్యాఖ్యానిం చారు. ఆయన వల్లనే జిల్లాలో పార్టీకి ఆదరణ లేకుండా పోయిందని అన్నారు. ఎర్రబెల్లి చక్కిలి గింతలు పెట్టడం తప్ప ఎవ్వరికీ రూపాయి సహాయం చేయరని విమర్శించారు. కొన్ని జిల్లాల్లో తమ ఎమ్మేల్యేలు ప్రజలకు ఇరిటేషన్ పెంచారన్నారు. దానిని ఎలా మేనేజ్ చేయాలో పార్టీకి ప్లాన్ లేకపోతే ఎలా గెలుస్తామని అడిగారు.

ఇకపోతే వరంగల్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలకు సెక్యూరిటీ అవసరం లేదని... కుక్కలు కూడా వారి వెంట పడవంటూ తక్కలపల్లి రవీందర్ వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఉండి ఎవ్వడు ఏ మోసం చేసిండో చూపిస్తా.. నాకు ఆల్రెడీ 55 సంవత్సరాలు క్రాస్ అయ్యాయి ఇంకా నన్ను ఏం చేస్తార్రబై.. ఒక్కొక్కడిని ఆట ఆడుకుంటా వేట మొదలైంది. కేసీఆర్ హాస్పిటల్‌లో ఉండి బుక్స్ చదువుతున్నాడు, భవిష్యత్తు ఎలా చెయ్యాలని... నేను, కేసీఆర్ ఒక్క కార్తెలోనే పుట్టాం బిడ్డ. కార్యకర్తలను కాపాడుకునే సత్తా నాకు పుష్కలంగా ఉంది. రాత్రి 12 గంటలకు ఆపద వచ్చిన ఫోన్ చేయండి వస్తా. నీకు ధైర్యం ఉంటే నా కార్యకర్తను ముట్టుకో, తర్వాత ఏమైతదో చూసుకో. ఇన్నిరోజులు ఎమ్మెల్యే పదవి ఉంది కాబట్టే అలోచించాను, ఇప్పుడు మనల్ని ఆపేటోడు లేడు. ఒక్క అయ్య అవ్వకు పుట్టి ఉంటే, నేను చేసిన తప్పులను నిరూపించాలని నాపై ఆరోపణలు చేసిన వారికీ సవాల్ చేసిన కానీ ఎవ్వడు రాలే.

మనం ఎవ్వరి జోలికి పోవొద్దు, మన జోలికి వస్తే వదిలిపెట్టొద్దు. కార్యకర్తకు ఆపద వస్తే మెరుపు వేగంతో వస్తా... మీకు అండగా నిలబడుతా' అంటూ శంకర్ నాయక్ కామెంట్స్ చేశారు.

అయ్యప్

మాజీ డీఎస్పీ నళినికి అదే ఉద్యోగం ఎందుకు ఇవ్వొద్దు

అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్న

హైదరాబాద్,డిసెంబర్1 తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినికి పోలీస్ శాఖలో అదే ఉద్యోగాన్ని ఇవ్వడానికి ఇబ్బంది ఎమిటని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అడిగారు. నళినికి ఉద్యోగం చేయాలని ఆసక్తి వుంటే వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని సీ.ఎస్, డీజీపీలను ఆదేశించారు. పోలీస్ శాఖలో మార్గదర్శకాలకు సంబంధించి అవరోధాలేమైనా వుంటే అదే హోదాలో ఇతర శాఖలో ఉద్యోగాన్ని ఇవ్వాలని సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు, పోలీస్ శాఖలో నియామకాలమీద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినా చాలా మంది తిరిగి ఉద్యోగాల్లో చేరిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. ఇదే నియమం పవిత్రమైన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉన్నత ఉద్యోగాన్ని త్యజించిన నళినికి మాత్రం తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో అభ్యంతరాలు ఎందుకుండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం రాజీనామా చేసిన నాయకులకు పదవులు వచ్చినప్పుడు, నళినికి ఎందుకు అన్యాయం జరగాలని అన్నారు. తిరిగి ఉద్యోగంలో చేరడానికి నళిని సుముఖంగా ఉంటే, వెంటనే ఆమెకు ఉద్యోగం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

– సచివాలయంలో మంత్రులను కలిసేలా చర్యలు
–అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్15(:ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డా.బి.ఆర్.అంబెడ్కర్ తెలంగాణ సచివాలయానికి వచ్చే ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి మంత్రుల ఛాంబర్స్ లో నిర్దిష్టమైన సమయం, ప్రత్యేక అనుమతులు కల్పించేందుకు అధ్యయనం చేయాల్సిందిగా సిఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి రవిగుప్తా,్ ÷నాన్స్ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, మెడికల్ రిక్రూట్ మెంట్ బోర్డు సెక్రటరీ గోపికాంత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి, పోలీస్ రిక్రూట్ మెంట్ సెక్రటరీ, వి.వి.శ్రీనివాసరావు, అడీషినల్ సిపి విక్రమ్ సింగ్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతినెల మొదటి వారంలో ఒకటి లేదా రెండు రోజులు పాటు సభలు నిర్వహించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరాబాద్ దాకా వచ్చే అవసరం తగ్గుతుందని అన్నారు. ఇందుకు గాను ప్రతినెల రెండు రోజుల పాటు పట్టణాలు, గ్రామల్లో సభలు నిర్వహించి, వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని, సమస్యల పరిష్కారానికి సమయం నిర్దేశిరచుకుని పరిష్కరించాలని సూచించారు. ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మంచి సత్సంబంధాలు ఏర్పడతాయని, సుహృద్భావ వాతావరణంలో ప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం వుంటుందని అన్నారు. విజ్ఞప్తులు, ఫిర్యాదులను డిజిటలైజ్ చేయాలని, ఎప్పటి కప్పుడు స్టేటస్ ను ప్రజలకు తెలియజేయాలని సిఎం చెప్పారు. ప్రజావాణికి అద్భుతమైన స్పందన వస్తున్నందున అందుకు అనుగుణంగా ఫిర్యాదుల స్వీకరణకు టేబుల్స్ పెంచాలని, కనీస అవసరాలయిన మంచినీరు, ఇతర వసతులను ప్రజలకు కల్పించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే వారిని చాలా జాగ్రత్తగా రిసీవ్ చేసుకోవాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చుడాలని అన్నారు. శిక్షణలో వున్న ఐఎఎస్ అధికారుల సేవలను కూడా వినియోగించుకోవాలని సిఎం సూచించారు.

ఎమ్మెల్సీ సాబ్జి మరణం తీరని లోటు

విజయవాడ,డిసెంబర్15ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఉద్యమ రాష్ట్ర నాయకులు షేక్ సాబ్జి దుర్మరణం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. సాబ్జి మరణం ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని నష్టమని పేర్కొంది. ఆకివీడులో అంగన్వాడీ సమ్మెకు మద్దతు తెలిపి తిరిగి భీమవరంలో అదే కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందని తెలిపింది.పిడిఎఫ్ తరఫున శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల వాణిని వినిపించడంలో దిట్ట అని తెలిపింది. అన్ని తరగతుల, వర్గాల ప్రజల తరఫున శాసనమండలిలోను, బయట పోరాడుతున్న యోధుడని పేర్కొంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తదనంతరం మన రాష్ట్రంలో యుటిఎఫ్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని వెల్లడించింది. రాష్ట్ర అధ్యక్షులుగా చాలా కాలం పని చేశారని, అలాంటి నాయకుడిని కారు ప్రమాదంలో కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంది. ఈ లోటు పూడ్చ లేనిదని, వారి శ్రీమతి షేక్ సుబాని, కుమార్తె అష్రఫ్ బేగం, కుమారుడు అబుల్ కలాం ఆజాద్ ఇతర కుటుంబ సభ్యులకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

ఎమ్మెల్సీ సాబ్జీ మృతితో తీవ్ర విషాదం

భీమవరం,డిసెంబర్15 ప్రజా ఉద్యమ నేత, ఉభయ గోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అకాల మరణంపై పలువురు సంతాపం తెలిపారు. ఆయన మరణంతో పశ్చిమ గోదావరి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది.ఉండి మండలం చెరుకు వాడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఏలూరు జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం బయలుదేరిన ఎమ్మెల్సీ సాబ్జీ ఆకివీడులో నాలుగు రోజుల నుంచి జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపి భీమవరం వస్తుండగా చెరుకువాడ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది.

ఆదిలాబాద్ రిమ్స్‌లో మెడికోల ఆందోళన

దాడిచేసిన వారిలో ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు కొనసాగుతున్న దర్యాప్తు

ఆదిలాబాద్,డిసెంబర్15 ఆదిలాబాద్ రిమ్స్‌లో వైద్య విద్యార్థులపై దాడి వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. రెండోరోజు కూడా జూనియర్ డాక్టర్లు విధులకు దూరంగా ఉంటూ ఆందోళన కొనసాగించారు. అత్యవసర సేవలకు తప్ప మిగిలిన సేవలకు హాజరు కాబోమని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే వైద్య విద్యార్థులపై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. డైరెక్టర్ పైనా కేసు నమోదైంది. రిమ్స్ హాస్టల్ ఆవరణలోకి బయటి వ్యక్తులను తీసుకొచ్చి దాడి చేయించిన ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి కుమార్ ను టర్మినేట్ చేశారు. అయితే, డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతవరకూ ఆందోళన ఆపేది లేదని స్పష్టం చేశారు.

మరోవైపు, రిమ్స్ మెడికోలపై దాడికి సంబంధించి విచారణ కమిటీ రంగంలోకి దిగింది. డీఎంఈ ఆదేశాలతో నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రొఫెసర్లు శివప్రసాద్, వీవీ రావ్ బృందం రిమ్స్ కు చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ విచారణ చేస్తామని స్పష్టం చేశారు. అసలు బయటి వ్యక్తులు హాస్టల్ లోకి ఎందుకు వచ్చారు. వైద్య విద్యార్థులపై దాడి ఎందుకు చేశారు.దాన్ని ప్రోత్సహించింది ఎవరు. ఎవరి ప్రమేయం ఎంత ఉంది.? అనే అంశాలపై పూర్తి విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు. పూర్తి నివేదికను ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో బుధవారం అర్ధరాత్రి వైద్య విద్యార్థులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. రిమ్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి కుమార్ కొందరి బయటి వ్యక్తులను తీసుకొచ్చి మెడికోలపై దాడికి పాల్పడగా పలువురికి గాయాలయ్యాయి. దీంతో వైద్య విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, డైరెక్టర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని జూనియర్ డాక్టర్లకు నచ్చచెప్పిన వినలేదు. ఈ క్రమంలో రిమ్స్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. గాయపడిన మెడికో కవిరాజ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడికి పాల్పడిన రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతి కుమార్, వసీం ఇతరులపై కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో వైద్య విద్యార్థులపై దాడి ఘటనకు సంబంధించి కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేశారు. గురువారం రిమ్స్ కళాశాలను సందర్శించిన కమిటీ ఘటనకు సంబంధించి ఆరా తీశారు. బయటి వ్యక్తులు లోపలికి రాకుండా రిమ్స్ లో భద్రత పెంచుతామని డైరెక్టర్ తెలిపినా వైద్య విద్యార్థులు శాంతించడం లేదు. డైరెక్టర్ ను మారిస్తేనే అందరికీ సరైన న్యాయం జరుగుతుందని పట్టుబడుతున్నారు.

వేడుకగా భజన్ లాల్ శర్మ ప్రమాణ స్వీకారోత్సవం

హాజరైన మోదీ, అమిత్ షా తదితరుల

జైపుర్,డిసెంబర్15 రాజస్థాన్ ముఖ్యమంత్రిగా భజన్ లాల్ శర్మ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తదితర బీజేపీ అగ్రనేతల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. బీజేపీ శాసన సభాపక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రులు దియా కుమారి, ప్రేమ్ చంద్ బైర్వా కూడా ప్రమాణ స్వీకారం చేశారు. భజన్‌లాల్ ఆరెస్సెఎస్ మనిషి. ఏబీవీపీ, బీజేవైఎంలో పనిచేశారు. భరత్‌పూర్ జిల్లా అటారీకి చెందిన ఈయన రెండుసార్లు సర్పంచ్‌గా పనిచేశారు. నాలుగుసార్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 1992లో అయోధ్య రామమందిర ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. కాగా, ఈ ఎన్నికల్లో సొంత ప్రాంతం వదిలి.. దాదాపు 200 కిలోమీటర్ల దూరంలోని సంగనేర్ నుంచి పోటీ చేశారు. తాను పొలిటికల్ సైన్స్ లో ఎంఏ చేశానని ఎన్నికల అఫిడవిట్ లో భజన్ లాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన వ్యాపారాన్ని నడుపుతున్నారు. నవంబర్ 25న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 115 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 69 సీట్లు సాధించింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి ఎకాఎకిన సీఎం పీఠాన్ని చేపట్టిన ఘనత భజన్‌లాల్ శర్మకు దక్కుతుంది. రాజస్థాన్ కొత్త ముఖ్యమంత్రిగా ఆయన శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. జైపూర్‌లోని రామ్‌నివాస్ బాగ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఆయన చేత గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా ప్రమాణస్వీకారం చేయించారు. బీజేపీ నేతలు దియా కుమారి, ప్రేమ్ చంద్ బైర్వా ప్రమాణ స్వీకారం చేశారు. భరత్‌పూర్‌లోని అటారీ గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో భజన్‌లాల్ (56) జన్మించారు. తన సొంత తహసిల్ నద్‌బయిలోని ప్రభుత్వ పాఠశాలలోనే ఆయన చదువుకున్నారు. 1989లో మహారాణి శ్రీ జయ ప్రభుత్వ కాలేజీలో బీఏ పూర్తి చేశారు. కాలేజీలో చదువుతున్న రోజుల్లోనే ఆయన బీజేపీ యువజన విభాగమైన ఏబీవీపీలో చేరారు. భరత్‌పూర్ జిల్లా కో-కన్వీనర్‌గా కూడా సేవలందించారు. 1994లో 27 ఏళ్ల వయస్సులోనే ఆయన అటారి గ్రామ సర్పంచ్ అయ్యారు. రెండు సార్లు ఇదే పదవిలో కొనసాగారు. ఆ తర్వాత కూడా పార్టీలో వివిధ పదవుల్లో పనిచేశారు. మండల అధ్యక్షుడిగా, రెండు మూడు సార్లు రాష్ట్ర బీజేపీ కార్యదర్శిగా సేవలు అందించారు. దియాకుమారి: జైపూర్‌ను పాలించిన చిట్టచివరి మహారాజు మాన్ సింగ్-2 మనుమరాలు. 2013లో బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. 2013లో సవాయ్ మధోపూర్ నుంచి రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నిక కావడంతో ఆమె రాజకీయ జర్నీ విజయవంతంగా మొదలైంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి దేవకినందన్ కాకాపై 5,51,916 ఓట్ల భారీ ఆధిక్యంతో అఖండ విజయం సాధించింది. దీంతో ఆమె పార్లమెంటు సభ్యురాలిగా జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రేమ్ చంద్ బైర్వా: దుడు విధాన్ సభ నియోజకవర్గం ఎమ్మెల్యేగా 54 ఏళ్ల ప్రేమ్ చంద్ బైర్వా ఇటీవల జరిగన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి బాబూలాల్ నగర్‌పై 35,743 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి బైర్వా ఓటమిని చవిచూశారు. ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థి బాబూ లాల్ నగర్ 14,799 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

సర్వీస్ కమిషన్ సభ్యుడు కారెం రాజీనామా

తాము ఉద్యమకారులమంటూ వ్యాఖ్య

హైదరాబాద్,డిసెంబర్15): టీఎస్‌పీఎస్సీలో రాజీనామాల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే చైర్మన్ పదవికి జనార్దన్ రెడ్డి రాజీనామా చేయగా ఆ మరుసటి రోజు ఐదుగురు సభ్యులు రాజీనామా చేశారు. తాజాగా కారం రవీందర్ రెడ్డి కూడా రాజీనామా చేశారు. టీఎస్‌పీఎస్సీలో సిబ్బంది కొరత ఉన్నా నియామక పక్రియ వేగవంతం చేశామని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి తెలిపారు. ఇద్దరి తప్పిదానికి సంస్థ మనుగడకే నష్టం వచ్చిందన్నారు. సంబంధం లేని వ్యక్తులు సైతం అపవాదు మోస్తున్నారన్నారు. తాము ఉద్యమకారులమని, ఎప్పుడూ నిరుద్యోగుల పక్షానే నిలబడతామంటూ రవీందర్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీలో మొత్తం ఐదుగురు మెంబర్లున్నారు. ప్రొఫెసర్ బండి లింగారెడ్డి, కోట్ల అరుణ కుమారి, సుమిత్రానంద్ తనోబా, కారం రవీందర్ రెడ్డి, ఆర్.సత్యనారాయణ 2021 మే 21న సభ్యులుగా చేరారు. తాజాగా రవీందర్ రెడ్డి రాజీనామాతో అందరూ రాజీనామా చేసినట్టు అయింది.

గ్రూప్1 ప్రిలిమ్స్, ఏఈఈ, డీఏఓ సహా పలు పోటీ పరీక్షలకు సంబంధించిన క్వశ్చన్ పేపర్లు లీక్ అయ్యాయి. దీంతో అప్పటికే నిర్వహించిన ఆయా పరీక్షలను టీఎస్?పీఎస్సీ రద్దు చేసింది. కొన్ని పరీక్షలను వాయిదా వేసింది. ఈ లీకులతో సంబంధం ఉన్న సుమారు వంద మందిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే

కమిషన్ సెక్రటరీపై గానీ, సెక్షన్ ఆఫీసర్‌పై గానీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరుద్యోగులు ఆందోళనలు చేశారు.

మరోపక్క నిరసనల మధ్యనే రెండోసారి గ్రూప1 ప్రిలిమ్స్ నిర్వహించారు. కానీ ఈ ఎగ్జామ్ విషయంలో కూడా నిబంధనలు అమలు చేయలేదనే ఆరోపణలతో హైకోర్టు రద్దు చేసింది. ఈ క్రమంలో నిరుద్యోగుల్లో టీఎస్‌పీఎస్సీపై నమ్మకం తగ్గింది. కమిషన్ చైర్మన్, సెక్రటరీ సహా మెంబర్లను తొలగించాలనే నిరుద్యోగులు, రాజకీయ నేతలు డిమాండ్ చేశారు. ఇదే సమయంలో అసెంబ్లీకి ఎన్నికలు రావడంతో ప్రతిపక్షాలకు ఇదే ప్రధాన ఎజెండాగా మారింది. కాంగ్రెస్ పార్టీ ఏకంగా పలు పోటీపరీక్షల షెడ్యూల్‌తో కూడిన జాబ్ క్యాలెండర్‌ను రిలీజ్ చేసింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవి నుంచి జనార్దన్ రెడ్డి తప్పుకున్నారు.

20న యువగళం విజయోత్సవ సభ

పోలేపల్లిలో సభకు భారీగా ఏర్పాట్లు

ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిన టిడిపి

అమరావతి,డిసెంబర్15 యువగళం విజయోత్సవ జైత్రయాత్ర సభకు టిడిపి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి 7 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 20న విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలోని పోలేపల్లిలో భారీ సభ ఏర్పాటు చేసేందుకు టిడిపి సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక రైళ్లు ఈ నెల 19న చిత్తూరు, తిరుపతి, రైల్వే కోడూరు, అనంతపురం, ఆదోని, నెల్లూరు, మాచర్ల నుంచి ప్రారంభమై తర్వాతి రోజు విజయనగరం చేరుకోనున్నాయి. ఒక్కో రైలులో 1300 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు అ÷-దదెకు బస్సులను సమకూర్చాల్సిందిగా ఆర్టీసీ అధికారులకు ఏపీ టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు.జైత్రయాత్ర విజయోత్సవ సభకు టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ తోపాటు బాలకఅష్ణ ఈ సభకు హాజరుకానున్నారు. టిడిపి ? జనసేన పొత్తు ప్రకటన చేసిన తర్వాత ఒకే వేదికపైకి చంద్రబాబు, పవన్ రానుండటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుంచి ఇరుపార్టీల శ్రేణులతో పాటు అభిమానులు భారీ ఎత్తున సభకు తరలివస్తారని అంచనా.

తెలంగాణలో ప్రజా ప్రతినిధులపై 115 కేసులు

హైకోర్టుకు రిజిస్ట్రార్ నివేదిక

హైదరాబాద్,డిసెంబర్15 తెలంగాణలో ప్రజాప్రతినిధులపై కేసుల వివరాలను హైకోర్టుకు రిజిస్ట్రార్ నివేదిక అందజేసింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రజా ప్రతినిధులపై 115 కేసులు ఉన్నాయని వెల్లడించింది. 20 కేసులు సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. 46 కేసులు ప్రజా ప్రతినిధులకు సమన్లు జారీ చేసే దశలో ఉన్నాయని వివరించింది. 10 కేసుల్లో ప్రజా ప్రతినిధుల కేసులపై స్టే ఉందని పేర్కొంది. కాగా ఈ రోజు (శుక్రవారం) నుంచి 2 నెలల లోపు విచారణ పూర్తి చేయాలని సీబీఐ కోర్టును హైకోర్ట్ ఆదేశించింది. సంబంధిత పోలీసులు 2 వారాల్లో సమన్లు జారీ చేయాలని హైకోర్ట్ ఆదేశించింది. స్టే పిటిషన్లపై ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. 15 కేసులు ట్రయల్ దశలో ఉన్నాయని, వాటిని త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. 5 కేసుల్లో వెంటనే ప్రజా ప్రతినిధుల కేసులపై ఛార్జ్‌షీట్ నంబర్లు దాఖలు చేయాలని హైకోర్టు పేర్కొంది. మూడు నెలల లోపు పూర్తి వివరాలతో మరో రిపోర్ట్ సమర్పించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.

ఐటిలో విశాఖను అభివృద్ధి చేసిన ఘనత టిడిపిదే

అనకాపల్లి,డిసెంబర్15: విశాఖను ఐటిరంగంలో అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని టీడీపీ యువనేత నారా లోకేష్ అన్నారు. విశాఖలో పరిశ్రమలను ఏర్పాటు చేసి మరింతగా అభివృద్ధి చేస్తామని అన్నారు. యువగళం పాదయాత్ర జిల్లాలో అనకాపల్లిలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా అచ్చుతాపురంలో ఎస్ఈజెడ్ బాధితులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. విశాఖలో ఐటీ అభివృద్ధి చేశామని.. టీడీపీ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున పరిశ్రమలు విశాఖ నుంచి నడుస్తాయన్నారు. ఈ రోజు వ్యవసాయరంగం సంక్షోభంలో ఉందన్నారు. ఉల్లిగడ్డకి బంగాళదుంపకి తేడా తెలియని వారు ఇప్పుడు సీఎంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. అన్న క్యాంటీన్, టిడ్కో ఇల్లు ఇచ్చింది టీడీపీ అని అన్నారు. హుద్ హుద్ తుఫాన్ వస్తే ముందుగా వెళ్ళి ప్రజల కోసం అండగా నిలిచింది చంద్రబాబు అని చెప్పుకొచ్చారు. పరిశ్రమలు పెట్టినప్పుడు భూములు ఇచ్చిన వారికి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. పాదయాత్ర అనంతరం అన్ని నియోజక వర్గాలలో పర్యటిస్తానని.. ప్రజా సమస్యలపై మరింత దృష్టి పెడతామని లోకేష్ పేర్కొన్నారు.

టి వర్క్స్ సిఇవో తొలగింపు

హైదరాబాద్,డిసెంబర్15: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పలు సంస్థలకు నామినేటెడ్ పదువుల అనుభవిస్తున్న వారిని తొలగిస్తున్నారు. అలాగే మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే కీలక పదువుల్లో ఉన్న వారిని తొలగించడంతో పాటు భారీగా ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. ఇప్పుడు తాజాగా టీ-వర్క్స్ సీఈవోను సర్కార్ తప్పించింది. టీ-వర్క్స్ సీఈవో సుజయ్ కారంపురిని రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. టీ-వర్క్స్, టీ-ఫైబర్, ఎలక్ట్రానిక్స్ (ప్రమోషన్స్) డైరెక్టర్‌గా ఉన్న ఆయన్ను తొలగిస్తూ శుక్రవారం ఉదయం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాజీనామా చేయాలని ప్రభుత్వం కోరినా సుజయ్ తిరస్కరించడంతో ఆయనపై సర్కార్ వేటు వేసింది. టీ-వర్క్స్ కొత్త సీఈవోగా ఆనంద్ రాజ్ గోపాల్, టీ-ఫైబర్ హెడ్‌గా కాసుల ఆనంద్, ఎలక్ట్రానిక్స్ అండ్ డిజిటల్ వింగ్ హెడ్‌గా ఎస్‌కే శర్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

హెచ్ఎండిఎలో బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలి

హైదరాబాద్,డిసెంబర్15 హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ ఉద్యోగుల సహకారంతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం తనకు ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఆమ్రపాలికి హెచ్ఎండీఏ కార్యదర్శి చంద్రయ్య, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ బీ. ప్రభాకర్ ఐఎఫ్ఎస్, ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు, ఎ÷-లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, శ్రీనివాస్, లీగల్ స్పెషలిస్ట్ యశస్వి సింగ్‌తో పాటు హెచ్ఎండీ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కాగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గానూ ఆమ్రపాలి బాధ్యతలు చేపట్టారు. కార్పొరేషన్ అధికారులతో సమావేశమయ్యారు.

వేసవి నీటి ఎద్దడి రాకుండా చర్యలు

హైదరాబాద్,డిసెంబర్15 రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ముందుగా నీటి ఎద్దడి గ్రామాలను గుర్తించి అందుకు తగ్గట్లుగా ప్రణాళిక ఉండాన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాల పై చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క శుక్రవారం సమావేశమయ్యారు.

దాదాపు 3 గంటల పాటు సమగ్రంగా ఈ సమీక్షాసమావేశం జరిగింది. మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాల గురించి ఆ శాఖ ముఖ్యకార్యదర్శి స్మితా సభర్వాల్ మంత్రికి సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్లు, నదులు తదితర నీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు మంత్రి సీతక్క సూచించారు. రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గినప్పుడల్లా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని.. ఇరిగేషన్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మేడారం జాతరపై త్వరలోనే లైన్ డిపార్ట్‌మెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని పేర్కొన్నారు.

ఈ నెల 23న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంతరావు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనవాహిని న్యూస్):ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

న్ సామూహిక, వ్యక్తిగత విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాస్థాయిలో వేడుకలు నిర్వహించి విజేతలను రాష్ట్రస్థాయికి పంపించాల్సి ఉంటుందని ఈనేపథ్యంలో ఈ నెల 23వ తేదీన అంబేద్కర్ భవన్ వికారాబాద్ లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉదయం 9 గంటల నుంచి పోటీలు ప్రారంభం కానుండగా, ప్రతిభ చూపిన యువజన కళాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. యువజనోత్సవాల్లో పాల్గొనే కళాకారులు 15 నుంచి 29 ఏళ్ల వయసులోపు ఉండాలి. జిల్లాస్థా యిలో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన కళాకారులను జనవరి 12 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు.

ప్రదర్శనలుజ్ని జానపద నృత్యం (ఫోక్ డ్యాన్స్ ఒక్కో బృందంలో 10 మంది మాత్రమే ఉండాలి. ప్రదర్శనలో జానపద నృత్యాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. ప్రదర్శనకు 15 నిమిషాల సమయం మాత్రమే ఇస్తారు.జానపద నృత్యం (ఫోక్ డ్యాన్స్ సోలో) ఒక్కో బృందంలో ఐదుగురు మాత్రమే ఉండాలి. నృత్య ప్రదర్శన సమయం 7 నిమిషాలు మాత్రమే. జానపద గేయాలు(ఫోక్ సాంగ్ గ్రూప్) ఒక్కో బృందంలో అందరు కలిపి 10 మంది వరకు మాత్రమే ఉండాలి. సినిమా పాటలను అనుమతించరని, ప్రదర్శన సమయం 7 నిమిషాలు మాత్రమే.

జానపద గేయాలు (ఫోక్ సాంగ్ సోలో) ఒక్కో బృందంలో ఐదుగురు మాత్రమే ఉండాలి. గ్రూప్ విభాగాల్లో మొత్తం యువకులు లేదా యువతులు లేదా యువతీ యువకులు ఉండవచ్చు. వాయిద్య పరికరాలు వారే తెచ్చుకోవాలని, లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యమిస్తారన్నారు.

వ్యక్తిగత ప్రదర్శనలు

న్ వ్యాసరచన పోటీలు(స్టోరీ రైటింగ్) ఎంపిక చేసిన అంశంపై ఆంగ్లంలో 60 నిమిషాల్లో రాయాల్సి ఉంటుంది. ఒకసారి ఎంపిక చేసిన అంశం మార్చేందుకు వీలులేద్ను పోస్టర్ మేకింగ్ (పెయింటింగ్) చేసేందుకు 90 నిమిషాల సమయం ఇస్తారు. ఏ3 సైజ్ పేపర్ మీద మాత్రమే వేయాలి. పెయింటింగ్ సామగ్రి తెచ్చుకోవాలి.

న్ వక్తృత్వ పోటీలు: అభ్యర్థులు లాటరీ ద్వారా ఎంపిక చేసిన అంశంపై ఆంగ్లంలో 3 నిమిషాల్లో మాట్లాడాల్ని ఫొటోగ్రఫీలో పాల్గొనేవారు రెండు ఫొటోగ్రాఫ్స్ మొబైల్, కెమెరాతో పాటు ప్రింట్లు తీసుకురావాలి. ఫొటో 1 ఎంబీకి తక్కువ కాకుం డా 2 ఎంబీకి ఎక్కువ కాకుండా చూడాలి. ప్రగ తిశీల్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్, యోగా, క్రీడలు, శారీరక శ్రమ, ప్రకృతి దృశ్యం వంటి అంశాలలో ఫొటోగ్రఫీ పోటీలు ఉంటాయి.

యువక్రితి: యువతీ, యువకులకు దేశంలోని వివిధ ప్రాంతాల హస్తకళలను అర్థం చేసుకునేం దుకు అభినందించేదుకు ప్రత్యేక అవకాశం ఇస్తారు. హస్తకళలు, వస్త్రాలు, వ్యవసాయ ఉత్పత్తుల కేటగిరీలో గరిష్టంగా ఇద్దరిని ఎంపిక చేస్తారు.యువజనోత్సవాల్లో

పాల్గొనాలనుకునే ఔత్సాహికులు ఈ నెల 19వ తేదీలోగా వివరాలు అందజేయాలన్నారు. పేరు, పుట్టినతేదీ. వయసు, ఆధార్ కార్డు, అడ్రస్, ఫోన్ నంబర్ ప్రదర్శనల వివరాలను %dysovikarabad@gmail.com%



కు మెయిల్ చేయాలి. జిల్లా యువజన క్రీడలశాఖ కార్యాలయం (ఐడీఓసీ 2 nd floor S% - 15)లో స్వయంగా కూడా అందజేయవచ్చు. వివరాలకు 9676638201 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

క్రికెట్ పోటీల విజేతలకు అభినందనలు

పెద్దపల్లి: రామగిరి (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
సెంటినరీ కాలనీ వాణి సెకండరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రికెట్ విజేతలను శుక్రవారం పాఠశాల హెచ్ఎం ఎం.ఏ.ఖాయిం అభినందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జీ.ఎఫ్) అండర్-14 విభాగంలో పెద్దపల్లి జిల్లా విజేతగా నిలిచింది. ఈ జట్టుకు కెప్టెన్ గా 8వ తరగతి విద్యార్థులు పల్లె.సాక్షిత్ రావు,సాయి రక్షిత్, అభిషేక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసి అభినందనలు తెలిపారు. ఉప హెచ్ ఎం ప్రేమలీల, పీ.ఈ.టీలు బుద్దుల తిరుపతి, సతీష్ లు పాల్గొన్నారు.

జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

చిన్నారిని అభినందించిన నాయకులు

(జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాలబాబు)
చిగురుమామిడి మండలం ఇందూర్థి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు భీమర రేణుక లక్ష్మణ్ దంపతుల కుమార్తె చిన్నారి బిమర సహస్ర జన్మదిన సందర్భంగా ఇందుర్తి మండల పరిషత్ పాఠశాలలో జన్మదిన సందర్భంగా పదివేల రూపాయల విలువగల బ్లూటూత్ మైక్ సెట్ బహుకరించిన తల్లిదండ్రులూ ఇందుర్తి గ్రామంలో వారి కుమార్తె జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక బహుమతిని అందజేయడం అభినందనీయమని లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి భీమర రేణుక లక్ష్మణ్ దంపతులనూ అభినందించి విరీనీ ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని గ్రామ నాయకులు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్కూల్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి అందె స్వామి మాజీ వార్డు సభ్యులు అందే సురేష్ నాయకులు గట్టు ఎల్లయ్య బురికి ప్రభాకర్ అంగన్వాడి టీచర్లు మావురవ్వ విజయ సరస్వతి గ్రామస్తులు రవి లక్ష్మణ్ సదానందం తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉండాలి

-భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి

పెద్దపల్లి: రామగిరిబీ (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
పెద్దపెల్లి జిల్లా రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐటి శాఖ మరియు అసెంబ్లీ వ్యవహారాల మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. తద్వారా స్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు జిల్లాకు ఒక కార్మిక భవనం కట్టిస్తామని, కార్మికులకు బైకులు (మోటార్ సైకిల్,స్కూటీ) పంపిణీ చేస్తామని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో కార్మిక మంత్రి నిండు సభలో హామీ ఇచ్చి ఆ హామీని విస్మరించారని స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా ప్రత్యేకంగా హాస్పిటల్స్ మరియు స్కూలు కళాశాలలు కట్టించి కార్మికులకు కార్పొరేట్ వైద్యం కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. 55 సంవత్సరములు దాటిన కార్మికునికి ఐదువేల పెన్షన్ అమలు చేయాలని కోరారు. రెక్కాడితే గాని డొక్కాడని నిర్మాణ కార్మికులు ఎందరో ఉన్నారని వారికి పూర్తిస్థాయిలో వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వెల్ఫేర్ బోర్డులో సభ్యత్వం పొందిన కార్మికులకు ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలని స్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కోశాధికారి కలవచర్ల గ్రామ అధ్యక్షులు ఎస్కే షరీఫ్, పన్నూరు రత్నాపూర్ గ్రామ అధ్యక్షులు బైరి శంకర్, సురేష్, సంపత్, రాములు, భూమయ్య. మల్లయ్య ,సమ్మయ్య ,సారయ్య, విష్ణువర్ధన్, ప్రభాకర్, రాయమల్లు, సంతోష్ పాల్గొన్నారు.

బొమ్మ రాస్ పేట దుద్యాల మండలాల్లో మీ సేవ కోసం దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ నాయక్‌వికా రాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనవా హిని న్యూస్): బొమ్ రాస్ పెట్, దుద్యాల గ్రామాల్లో అర్హులైన అభ్యర్థులు మీసేవ నిర్వహ ణకు దరఖాస్తు చేసుకోవా ల్సిందిగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఒక ప్రకటన తెలిపారు. మీసేవ నిర్వహణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిగ్రీ అర్హతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం కచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థులు స్థానికులై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు డిసెంబర్ 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ అర్జీలను కలెక్టర్ కార్యాలయంలోని ఈ డిస్టిక్ మేనేజర్ (ఈడీఎం) అందజేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఆన్ లైన్ లో నమోదు చేసుకొని రైతు నుంచి పత్తి కొనుగోలు చేయాలి

రైతు ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ ఇస్తే చాలు .. వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనవాహిని న్యూస్):పత్తి పంట సాగు వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాని పక్షంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ధ్రువీకరణ పత్రం ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. రైతుల పంటల వివరాలు ఆన్లైన్లో లేనట్లయితే రైతు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి సంయుక్తంగా పంట పొలాలను పరిశీలించి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధ్రువీకరణ పత్రాన్ని పరిగణలోకి తీసుకొని జిన్నింగ్ మిల్లు వద్ద సిసిఐ వారు పంట కొనుగోలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ నిబంధనలు అర్హులైన పోడు మరియు కౌలు రైతులకు వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. పత్తి కొనుగోలు విషయంలో రైతులు ఏ విధమైన ఆందోళన కలెక్టర్ తెలుపుతూ.. పత్తి కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15(జనవాహిని న్యూస్):అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శు క్రవారం ఓటర్ నమోదుపై (స్పెషల్ సమ్మర్ రివిజన్) వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ళు వయస్సు నిండిన వారందరూ తప్పనిసరిగా ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్ వారీగా విస్తృతస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 1300 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. వలస పోయిన, మరణించిన ఓటర్లు గుర్తించి తొలగించేందుకు చర్యలుతీసుకుంటామన్నారు. ఓటర్ గుర్తింపు కార్డులో చిరునామా లో మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకోవాలని ఆయనసూచి ంచారు. ఓటర్లు తమ ఓటును వేరే ప్రాంతాలకు మార్చుకునే అవకాశం ఉన్నందున వాటిపై కూడా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని ఆయన వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమా వేశంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

'నేనెక్కడికీ వెళ్లడంలేదు' రోదిస్తున్న మహిళలకు శివరాజ్ భరోసా!

వరాజ్ సింగ్ చౌహాన్.. మహిళల నుంచి ఎనలేని ఆదరణ పొందిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి. ఆయన సీఎం పదవికి దూరమైనా.. అభిమానుల నుంచి ఆయనకు దక్కుతున్న ప్రేమ, అభిమానంలో ఏ మాత్రం తేడా కనిపించడం లేదు.రాష్ట్రంలోని ప్రజలు శివరాజ్‌ను ప్రేమగా అన్న, మామ అని పిలుచుకుంటారు. శివరాజ్ సింగ్ చౌహాన్‌తో అతని అభిమానులు, మద్దతుదారుల అనుబంధం విడదీయరానిది. ఇటీవల ఆయన విదిశలో తన మద్దతుదారులను, అభిమానులకు కలిసేందుకు వచ్చినప్పుడు భావోద్వేగ వాతావరణం ఏర్పడింది. వీరిలో మహిళలు అధికంగా ఉండటం విశేషం. శివరాజ్ సింగ్ చౌహాన్ తిరిగి రాష్ట్ర పగ్గాలు చేపట్టాలని వారంతా డిమాండ్ చేయడం విశేషం.

మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారం అందించాలి

జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందం

(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాలబాబు)చిరుమామిడి డిసెంబర్ 15 2023:చిగురుమామిడి మండలంలోని నవాబ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను స్థానిక జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి తినీ పరీక్షించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిష్టర్ పరిశీలించారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంతో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. విద్యాబోధన విద్యార్థుల ప్రగతి పై దృష్టి కేంద్రీకరించి ప్రతినెల మూడవ శనివారం పిటియం కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పేరెంట్ టీచర్ సమావేశాలలో విద్యార్థుల విద్యా మానసిక సామర్థ్యాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియ చెప్పాలన్నారు. పరిసరాలు, మూత్రశాలల పరిశుభ్రతను పాటించాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ పాలకవర్గం, విద్యా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు, స్వయం సహాయక గ్రూపుల సభ్యులు భాగస్వామ్యులు కావాలన్నారు. విద్యార్థుల కోరిక మేరకు పదవ తరగతి ప్రత్యేక క్లాసులకు హాజరయ్యే వారికి అక్షర ఫౌండేషన్ నుంచి అల్పాహారం అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బోయిన్ పద్మ, ప్రధానోపాధ్యాయులు రాజయ్య, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయినీ వేణుగోపాల్,బోయిన వంశీకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్, , కాంగ్రెస్ నాయకులు పిల్లి తిరుపతి, బోయిని విజయ్ కుమార్, ఎన్నం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కోసం జిల్లా స్థాయిలో ఆట పోటీలు

జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనవాహిని న్యూస్):అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని (3 డిసెంబర్ , 2023) పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బ్లాక్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిణి కేతావత్ లలిత కుమారి మాట్లాడుతూ ఈరోజు దివ్యాంగులను జూనియర్స్ (10 నుంచి 16 సంవత్సరాలు) , సీనియర్స్ (17 నుంచి 35 సంవత్సరాలు) రెండు విభాగాలుగా విభజించి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని షాట్ పుట్, జావలిన్ త్రో, రన్నింగ్,చెస్, క్యారమ్స్, వీల్ చైర్స్ మొదలైన ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలపడం జరిగింది.

అదేవిధంగా సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానంగా అన్ని రంగాల్లో బాగా రాణిస్తు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని జిల్లా అధికారిణి కేతావత్ లలిత కుమారి అన్నారు. అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసే వ్యక్తులు విజయాలను సాధిస్తే, ప్రతికూలతలను అదిగమిస్తూ అసమాన విజయాలను సాదించే దివ్యాంగులు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని అన్నారు. దివ్యాంగుల తల్లి తండ్రుల కన్న టీచర్లు, గార్డియన్లు పిల్లలకు తోడుగా నిలిచి వారికి సకాలంలో సరైన ప్రోత్సహాన్ని అందిస్తు దివ్యాంగులను ముందుకు నడిపించాలని ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తామే నిలబడాలని మనోస్థైరం పెరగడమే కాక వారిలో ఉన్న ఆత్మస్థై ర్యానికి ఇలాంటి ఆట పోటీలు నిర్వహించడం వల్ల వాళ్లలో ఉన్న ఆ భద్రత భావం పోతుందని. అంతేకాక ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున దివ్యాంగులను అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ వారిని అన్ని విధాలా ప్రోత్స హిస్తూ దివ్యాంగులలో ఆత్మగౌరవాన్ని మరింత పెంచి సమాజంలో దివ్యాంగుల పట్ల చూపిస్తున్న వివక్షతను పారదోలెందుకు ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొన్న వారందరు రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుతమైన విజయాలను సాదించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంతరావు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులందరికీ జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తామే నిలబడాలని కోరుకోవడమే కాక వారిలో ఉన్న ఆత్మస్థై ర్యానికి ఇలాంటి ఆట పోటీలు నిర్వహించడం మంచి నిదర్శనమని అని కొనియాడారు.

కార్యక్రమంలో డిఆర్డిఏ అడిషనల్ పీడీ నర్సింలు , చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ ప్రియదర్శిని, జయరాం రేణుక, వెంకటేశ్వరమ్మ, సీనియర్ అసిస్టెంట్ జహీరుద్దీన్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ చెందిన పీఈటీలు, వికారాబాద్ జిల్లాకు చెందిన దివ్యాంగులు మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది. హాజరు కావడం జరిగింది.

ఇస్తేమ ఏర్పాట్లను 30 లోపు పూర్తి చేయాలి

- జనవరి 6 నుంచి 8 వరకు ఇస్తే మ కార్యక్రమాలు
- ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (జనవాహిని న్యూస్): పరిగిలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి డిసెంబర్ 30లోగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.జనవరి 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముస్లిం మత పెద్దలు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు, మత పెద్దలు సమన్వయంతో పనిచేస్తూ ఇస్తేమ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. ఇస్తేమా కార్యక్రమానికి లక్షలాది మంది హాజరు అవుతున్న నేపథ్యంలో డివైడర్లతో కూడిన విస్తీర్ణమైన రోడ్లను ఏర్పాటు చేయాన్నారు. ట్రాఫిక్ అంతరాయం కాకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇస్తేమా కార్యక్రమం విజయవంతం దిశగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంచినీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు అంతరాయం లేకుండా తగినన్ని ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య పనుల విషయంలో పెద్ద మొత్తంలో సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిపిఓకు సూచించారు. ప్రతిరోజు సంబంధిత అధికారులు తమకు నిర్దేశించిన పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని, పనులకు రైతులు సహకరించేలా ఒప్పించి ఏమైనా నష్టం జరిగిన క్రమంలో రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో విజయ్ కుమారి, డిఎండబ్ల్యుఓ సుధారాణి, డిపిఓ తరుణ్ కుమార్, మిషన్ భగీరథ ఇఇ శ్రీనివాస్ బాబు, తహసిల్దార్ ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, పరిగి డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

- పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన.... జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారు.

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 15. జనవాహిని న్యూస్.

నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంనందు పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు. ఆంధ్రులకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించాడు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్ర హంలో పాల్గొని జైలుశిక్ష అనుభవిం చాడు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొనడం వల్ల మూడు సార్లు జైలుశిక్ష అనుభవించాడు. 1985 లో ప్రచురింప బడిన ఆంధ్ర ఉద్యమం కమిటీ (Committee for History of Andhra Movement) అధ్యయనంలో పొట్టి శ్రీరాములు -మహాత్మా గాంధీల మధ్య అనుబంధం ఏర్పడింది. సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరా ములు. సత్యాన్ని అహింసను ఆరాధి ంచే ప్రేమమూర్తి. శ్రీరాములు తన కర్తవ్య దీక్షలను ఉత్సాహంగా నిర్వహిస్తూ ఆశ్రమంలో అందరి మన్ననలనూ పొందాడు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. ప్రభుత్వం ప్రత్యక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు దిశగా అడుగులు వేయడంలో ముఖ్య పాత్ర పోసించారు. పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు గారు, అర్ముడు రిజర్వ్ పోలీసు డీఎస్పీ రంగముని గారు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సుదాకర్ గారు, శ్రీనివాసులు గారు, ఆర్.ఎస్ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ సర్కార్ కీలక పదవి

ప్రతినిధి తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి.ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులకు పదవులు కేటాయించింది.ఇందులో భాగంగా ఇటీవల కేంద్ర సర్వీసుల నుండి రాష్ట్రానికి తిరిగి వచ్చిన తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారిని కాటా ఆమ్రపాలికి ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ ఎం డి ఏ) కమిషనర్‌గా,మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీగా కాటా ఆమ్రపాలిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు.ఐఏఎస్ గోపికి అగ్రికల్చర్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది.ఆరోగ్య శాఖ కమిషనర్,ప్రిన్సిపల్ సెక్రటరీగా శైలజా రామయ్యార్,టీఎస్ఎస్‌పీడీసీఎల్‌గా ముషారఫ్ ఆలీ ఫరూఖీ,ట్రాన్స్ కో,జెన్ కో చైర్మన్ అండ్ ఎండీగా రిజ్వీ,టీఎస్పీడీసీఎల్ సీఎండీగా కర్నాటీ వరుణ్ రెడ్డి,డిప్యూటీ సీఎం ఓఎస్డీగా ఐఏఎస్ కృష్ణభాస్కర్,ట్రాన్స్ కో జేఎండీగా సందీప్ కుమార్ ఝాలను నియమిస్తూ సీఎస్ శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియమకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మహా జాతర ఏర్పాట్ల కోసం రూ.75 కోట్ల నిధుల విడుదల..

ఫిబ్రవరి 21 నుంచి మేడారం మహా జాతర జరగనుంది

కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశము

ప్రతినిధిమేడారం మహా జాతరకు నిధులొచ్చాయి.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసే ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది.నిధులు రావడంతో ఇక ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఆదివాసీ గిరిజన జాతరగా ములుగు జిల్లాలోని మేడారం జాతర పేరొందింది.

నాలుగు రోజుల పాటు వనమంతా జనమై వన దేవతలను దర్శించుకు ంటారు. తెలుగు రాష్ట్రాలు సహా ఛత్తీస్‌గఢ్,మహారాష్ట్ర,జార?ండ్ తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు

.దీంతో నాలుగు రోజుల పాటు మేడారం పరిసరాలు కోలాహలంగా మారతాయి.జంపన్న వాగులో స్నానాలాచరించి తల్లులను దర్శించుకొని బంగారాన్ని కానుకలుగా సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.ప్రతి రెండేళ్లకో సారి మేడారం మహా జాతర వైభవంగా సాగుతుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు ఈ మహా జాతర జరగనుంది. కోటిన్నర మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశమున్న ఈ జాతర కోసం రూ.75 కోట్లతో 21 శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి సర్కార్‌కు పంపినా ఎన్నికల కారణంగా అది ఆమోదం కాలేదు.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర కోసం రూ.75 కోట్ల విడుదలకు ఆమోదం తెలపడంతో ఇక జాతర పనులు వేగవంతం కానున్నాయి.ఫిబ్రవరి 21 నుంచి జాతర గతంలో 2022లో మేడారం జాతర జరగగా మళ్లీ 2024లో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 14న మాఘశుద్ధ పంచమి రోజున మండె మెలిగె,గుడి శు ద్ధీకరణ క్రతువుతో జాతర ప్రారంభం కానుంది.

సంపాదకీయం

రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి

ఇటీవలి ఎన్నికల్లో కొన్నిరాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలవుదీరాయి. అందులో బిజెపి ప్రభుత్వాలు కూడా ఉన్నాయి. మధ్యప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో బిజెపి ప్రభుత్వాలు కొలువుదీరాయి. తెలంగాలో కాంగ్రెస్ పార్టీ, కర్నాటకలోనే ఆరు నెలల క్రితమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అలాగే మిజోరంలో మిజో పార్టీ అధికారం చేపట్టింది. ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఎవరివైనా కేంద్రం తనవంతు సాయం, మద్దతు కొనసాగించాల్సిందే. అభివృద్ధి కోసం ఈ రాష్ట్రాలను పట్టుకుని ముందుకు సాగాల్సిందే. అప్పేడ దేశం కూడా అభివృద్ధికి బాటలు వేస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రధాని మోడీ అభినందనలు తెలుపుతూ కేంద్రం అన్ని విధాల అండగా ఉంటుందని మాటిచ్చారు. నిజానికి అన్ని రాష్ట్రాలకు కేంద్రం అండగా ఉండాలి. అక్కడి ప్రభుత్వాలు ఏ పార్టీవన్నది పక్కన పెట్టి ముందుకు సాగాలి. రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు.. ఈ రెంటిని అనుసంధానిస్తూ ముందుకు సాగాలి. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. ఇదే సందర్భం లో తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షించుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒకరోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. రాష్ట్రాల సమాహారమే దేశం అన్న విషయాన్ని మరవరాదు. రాష్ట్రాల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం పెద్దన్న పాత్ర పోషజంచాలి. విద్య,వైద్యం, ఆర్థిక రంగాల్లో నిరంతరంగా చేయూత ఇవ్వాల్సి ఉంటుంది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు,విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్దతరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న అధికారిక సంబంధాలు వేరు. సిఎంలుగా ఎవరైనా ఉండవచ్చు..ప్రధానిగా మరెవ రైనా ఉండవచ్చు.. కానీ వీరి రాజకీయాలకు రాష్ట్రాల అభివృద్ధి బలికావద్దు. రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎవరైనా కావచ్చు పాలనాపర విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. పార్టీలు ఏవైనా అధికారంలో ఉన్నది ఎవరైనా కేంద్రంతో నిరంతరాయంగా అనుసంధానం అవుతూనే ఉండాలి. ఏ ముఖ్యమంత్రి అయినాఢిల్లీ పర్యటనకు వెళ్లడం వంటివి రాజకీయ కోణంలో చూడరాదు. ఫెడరల్ వ్యవస్థలో సిఎంలు ప్రధానిని ,కేంద్ర మంత్రులను, కేంద్ర అధికారులను కలవడం సర్వసాధారణం. ఇది విమర్శించే రాజకీయ పార్టీలు గుర్తించాలి. తెలంగాణలో ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్ ప్రబుత్వం ఏర్పడింది. సిఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఓ వారం రోజుల క్రితం కొత్త ప్రభుత్వం ఏర్పడింది. మర్యాద పూర్వకంగా సిఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ఫోన్ చేసి మద్దతు కోరారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఇందులో కొత్తేమీ లేదు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అనేకానేక సమస్యలు కేంద్రం వద్ద పెండింలో ఉన్నాయి. విభజన హామీలు అమలు కాలేదు. రోడ్ల విస్తరణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. వీటిని ఆపడం వల్ల నష్టపోతున్నది ప్రజలే అని బిజెపి నేతలు గుర్తించాలి. కేంద్రంలో అధికారం లేకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చొరవ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నిస్సహాయంగా నిలబడింది. ఇకపోతే పలు పెండింగ్ ప్రాజెక్టులు, జిఎస్టీ నిధుల విడుదలకు సంబంధించి కేంద్రంతో సమస్యలు ఉండనే ఉన్నాయి. ఇవన్నీ కూడా పరిష్కరించుకోవడం సిఎంగా రేవంత్ రెడ్డి తక్షణ కర్తవ్యం. ఇవన్నీ చక్కబెట్టుకోవడం కోసం ఢిల్లీకి వెళ్లాల్సిందే. కేంద్ర రాష్ట్ర సంబంధాలు వేరు..రాజకీయ పోరాటాలు వేరని గుర్తించాలి. రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలను ఎప్పుడూ నిలదీయడంలోనూ వెనకడుగు వేయరాదు. గత పదేళ్లుగా తెలంగాణ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముఖ్యంగా మోడీ ఎందుకనో నిర్లక్ష్యంగా ఉన్నారు. అనేకానేక సమస్యలను పట్టించు కోవడం లేదు. అందువల్ల రాజకీయ విభేదాలను కట్టిపెట్టాలి. అభివృద్ధికి సంబంధించి రాష్ట్రాలతో కలసి చర్చించాలి. అప్పుడే పటిష్టమైన దేశంగా అభివృద్ధి సాధించగలదు.



పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం

సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

విజయవాడ,డిసెంబర్15 ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడలేక పోతున్నారు. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, స్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. పలు పట్టణాల్లో మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతు ందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలే రాజులు

ప్రజలను విస్మరిస్తే విపరీత పరిణామాలు - వారిని నిర్లక్ష్యం చేస్తే ఓటుతో బుద్ధి

న్యూఢిల్లీ,డిసెంబర్15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రజలను విస్మరించి పాలన సాగించిన కారణంగా ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. తెలంగాణలో కూడా నిరంకుశంగా వ్యవహరించిన కెసిఆర్ కూడా ప్రజాగ్రహానికి తలవంచక తప్పలదు. అలా కర్నాటక, రాజస్థాన్‌లలో కూడా ప్రభుత్వాలను ప్రజలు మర్చేశారు.

ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. చంద్రబాబును జైలుకు పంపాలన్న కసితోనే ఆయనపై అనేక కేసులు పెట్టాలరు. విపక్ష పార్టీలపైనా కేసులు పెట్టారు. విపక్ష పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ అందెవేసిన చేయిగా ఎదిగారు. కానీ భస్మాసురహస్తంలా అదే ఆయనను మొన్నటి ఎన్నికల్లో దెబ్బతీసింది. తాజా రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు అప్పట్లో ఫలించాయి. ఆయన దెబ్బకు టిడిపి ఉనికిలేకుండా పోయింది. అలాగే కాంగ్రెస్ ఇప్పుడు అదే దారి పట్టింది. కానీ అనూహ్యంగా కాంగ్రెస్ పుంజుకుని కెసిఆర్‌నే దెబ్బకొట్టింది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు చాలా ఉన్నాయి.. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు.అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. గత ఎన్నికల్లో గెలిచినా బిజెపి కూడా బలంగానే తన ఉనికిని చాటింది. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ సిఎం చేతుల్లో ఉంటుంది.

ఇక తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, తొలుత బీజేపీ రూపంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండకపోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమబెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఫలితంగా ఇప్పుడు ఆ రాష్ట్రంలో ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగింది. తెలంగాణలో కూడా ఇదే జరిగింది. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల తరఫున ఎవరైనా ఏ ఎన్నికల్లోనైనా గెలిస్తే వారిని తమ పార్టీలోకి కలిపేసుకుంటూ వచ్చిన కేసీఆర్ తరవాత పరిణామాల్లో మట్టి కరవాల్సి వచ్చింది. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించలేదు. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి రేవంత్ రెడ్డి కనిపించారు. కమలనాథుల బలం అనూహ్యంగా పెరగడానికి కెసిఆర్ నిరంకుశమే కారణమైనా...దానిని వారు నిలబెట్టుకోలేక పోవడంతో కాంగ్రెస్ అనూహ్యంగా దూసుకుని వచ్చింది. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో టీఆర్ఎస్ నాయకత్వం విఫలమైంది. అలాగే టిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతూ వచ్చారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలు పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్ చిన్నపాటి విమర్శను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను కేసీఆర్‌కు తెలియజేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ప్రయోజనాల కంటే తనకు ఏదీ ముఖ్యం కాదని చెప్పుకునే కేసీఆర్ మొత్తంగా తన కుటుంబ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించి పనిచేస్తున్నారని ప్రజలు బలంగా నమ్మారు. యధారాజా తథా ప్రజా అన్నట్లు కేసీఆర్ నియంతృత్వానికి అలవాటుపడిన మంత్రులు, శాసనసభ్యులు, ఇతర నాయకులు తమ ఇలాకాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం మొదలు పెట్టారు. మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, ముత్తిరెడ్డిల భూ కబ్జాలు ఇందుకు ఉదాహరణలుగా చూడాలి. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. కెసిఆర్ పతనం కోరి తెచ్చుకుందే తప్ప ఎవరితోనో రాలేదు.

సిద్దిపేట జిల్లాలో దారుణం

- గన్‌తో భార్యా పిల్లలను కాల్చి తానూ ఆత్మహత్య
- కలెక్టర్ గన్‌మెన్ ఆకుల నరేశ్ దురాగతం
- ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు

సిద్దిపేట,డిసెంబర్15: సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామునిపట్లలో శుక్రవారం దారుణం జరిగింది. కలెక్టర్ వద్ద గన్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి భార్యాపిల్లలను కాల్చి తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన స్థానికంగా కలకలం రేపింది. గన్‌మెన్ నరేశ్ తన భార్య, ఇద్దరు పిల్లలను చంపిన అనంతరం గన్‌తో తానూ కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వద్ద గన్ మెన్ గా పని చేస్తున్న ఆకుల నరేష్, తన భార్య చైతన్య, కుమారుడు రేవంత్, కుమార్తె హిమశ్రీతో కలిసి చిన్నకోడూర్ లోని రామునిపట్లలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం నరేశ్ విధులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉన్నాడు. తన వెంట తెచ్చుకున్న 9 ఎంఎం పిస్టల్ తో భార్య, పిల్లలను కాల్చేశాడు. అనంతరం తానూ కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విధులకు రాకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది ఇంటికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో ఉన్న నలుగురిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాలను ఆస్పత్రికి తరలించారు. వీరి ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమా.? లేక కుటుంబ కలహాలు కారణమా.? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది. అయితే అప్పుల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్టు సమాచారం. ఈ గొడవల కారణంగా స్కూలుకు వెళ్లిన పిల్లలను ఇంటికి తీసుకువచ్చిన నరేష్.. ఆవేశంగా తన దగ్గర ఉన్న గన్‌ను తీసుకొని మొదటగా పిల్లలను కాల్చి తర్వాత భార్యను.. ఆపై తనకు తాను కాల్చుకుని మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

హమాస్‌పై యుద్ధం

ఇజ్రాయెల్‌కు అమెరికా కీలక సూచన

జెరూసలెం: గాజాపై రెండు నెలలుగా చేస్తున్న యుద్ధ తీవ్రతను తగ్గించాలని ఇజ్రాయెల్‌కు అమెరికా సూచించింది. ఇక నుంచి గాజాలో సామాన్య పౌరుల ప్రాణాలు పోకుండా చూడాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని కోరారు

.ఈ మేరకు ఇజ్రాయెల్ వెళ్లిన వైట్‌హౌజ్ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జేక్ సుల్లివాన్ ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గల్లాంట్, రక్షణశాఖ ఉన్నతాధికా రులతో చర్చలు జరిపారు.'నేను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ తోనూ మాట్లాడ ను. గాజాపై యుద్ధ తీవ్రతను తగ్గించి ఉగ్రవాదులు టార్గెట్‌గా మాత్రమే దాడులు చేయాలని చెప్పాను. సామాన్య పౌరుల ప్రాణాలు కాపాడాలని కోరాను. అయితే ఇజ్రాయెల్ ఎప్పటి నుంచో ఇది మొదలు పెడుతుందో చెప్పలేను. గాజాపై ఇజ్రాయెల్ దాడులు మాత్రం మరింత కాలం కొనసాగు తాయి'అని సుల్లివాన్ ఇజ్రాయెల్ మీడి యాకు తెలిపారు.తన పర్యటనలో భాగం గా శుక్రవారం రమల్లా వెళ్లనున్న వైట్‌హౌజ్ సెక్యూరిటీ సలహాదారుసుల్లివాన్ పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బా స్‌తోనూ చర్చలు జరుపుతారు. పాలస్తీనా అథారిటీని ప్రక్షాళన చేసి కొత్తరూపు తీసుకువచ్చే విషయంపై వీరి మధ్య చర్చలు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.

అప్పుల పేరుతో తప్పించుకునే యత్నం

విద్యుత్ అప్పులపై అబద్ధాలు చెప్పారు

గవర్నర్ ప్రసంగంపై నిర్జన్ రెడ్డి విమర్శలు

వనపర్తి,డిసెంబర్1:అప్పుల పేరుతో పథకాల నుంచి కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. తొమ్మిదిన్నరేళ్ల పాలన మీద బురద చల్లే కంటే 6 గ్యారంటీల అమలు మీద కాంగ్రెస్ పార్టీ శ్రద్ధ వహిస్తే మంచిదని హితవుపలికారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగాన్ని నిరంజన్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగంలా కాకుండా కాంగ్రెస్ మ్యానిఫెస్టోను చదువుతున్నట్లుగా ఉందిని అన్నారు. ఇదేనా కాంగ్రెస్ తీరు అని ప్రశ్నించారు. ఆర్థిక విధ్వంసం కాదు .. ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చామని అన్నారు. అబద్ధాలు చెప్పడం వలన అభాసుపాలు కావడం తప్ప ఏమీ ఉండదన్నారు. విద్యుత్ శాఖలో రూ.86 వేల కోట్ల అప్పులను చూపడం హాస్యాస్పదమన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు లోబడి అత్యంత తక్కువగా రుణాలు తీసుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు మాని ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని బాగు చేయకున్నా నష్టం చేయకుంటే చాలన్నారు. మొత్తం గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ ఈ పది సంవత్సరాలలో తిరోగమనంలో ఉంది అన్నట్లు చెప్పారని నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారో చెప్పాలన్నారు. వాటిపై దృష్టి పెడితే మంచిదన్నారు.

స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. ఐటీలో భారీ జంప్..

స్టాక్ మార్కెట్ లో బుల్ జోరు కొనసాగింది. గురువారం కూడా భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా భారీ లాభాల్లో ముగిసింది. అంతర్జాతీయ అనుకూల పవనాలతో మార్కెట్లు గ్రీన్ స్థిరపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 969 పాయింట్ల పెరిగి 71,483 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 273 పాయింట్లు పెరిగి 21,456 స్థిర పడింది. బీఎస్ఈ 30 ఇండెక్స్ లో హెచ్ సీఎల్ టెక్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎస్బీఐఎన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్టీపీసీ, విప్రో, పవర్ గ్రిడ్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్ టీ, టాటా మోటర్స్, ఎంఅండ్ఎం, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, టైటాన్, హిందుస్థాన్ యూనిలివర్,

సన్ ఫార్మా లాభాల్లో ముగిశాయి.యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, ఐటీసీ, మారుతీ, భారతీ ఎయిర్ టెల్, నెస్లే ఇండియా నష్టాల్లో ముగిసింది.

మార్కెట్లోకి ఆకర్షణీయమైన జీఎంపీతో మరో ఎస్ఎంఈ ఐపీఓబీ ఈ బెంచ్ మార్క్ ఐపీఓ కు అప్లై చేయొచ్చా?

స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజ్ కేటగిరీలో బెంచ్ మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ ఐపీఓ డిసెంబర్ 15న ఓపెన్ అయింది.

ఈ ఐపీఓకు డిసెంబర్ 18 వరకు అప్లై చేసుకోవచ్చు. ఈ ఐపీఓ లాట్ సైజ్ 2000. ఒక్కో ఈక్విటీ షేర్ ధరను రూ. 66 గా నిర్ణయించారు.బెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్బెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ లిమిటెడ్ టెక్నాలజీ కన్సల్టింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ ను అందిస్తుంది. కంపెనీ కంప్లీట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ను, ఐటీ ఇన్ ఫ్రా సర్వీసెస్ ను అందిస్తుంది. ప్లాట్‌ఫారమ్-యాజ్-ఎ-సర్వీస్ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-ఎ-సర్వీస్ మరియు సాఫ్ట్‌వేర్-యాజ్-ఎ-సర్వీస్ తో సహా అన్ని సర్వీస్ మోడల్‌లను ఈ కంపెనీ అందిస్తుంది. ఈ కంపెనీ సాఫ్ట్‌వేర్, వెబ్ ఆధారిత అప్లికేషన్‌లు, %×% ఇన్ ఫ్రా - సొల్యూషన్స్, వార్షిక నిర్వహణ ఒప్పందాలు (%ూవీజ%) మరియు ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్ (%ఖీమీ%) ను కూడా అందిస్తుంది. ట్రెడిషనల్, న్యూఏజ్ టెక్నాలజీల్లో ఈ కంపెనీ లోతైన డొమైన్ పరిజ్ఞానాన్ని కలిగి ఉంది. మార్కెట్లో ఈ కంపెనీకి సిల్వర్ టచ్ టెక్నాలజీస్ లిమిటెడ్, డైనకాన్స్ సిస్టమ్స్ %ఉ% సొల్యూషన్స్ లిమిటెడ్ లిస్టెడ్ సంస్థలు పోటీ దారులుగా ఉన్నాయి.ఈ ఐపీఓ ద్వారా బెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ లిమిటెడ్ రూ. 12.24 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా మొత్తం 1,854,000 ఈక్విటీ షేర్లను అమ్మకానికి పెట్టింది. ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, మూలధన వ్యయాల కోసం వెచ్చించనుంది.%ంబఎ-ంఎతీఅజ్ఞఅశీఅ ర్ఫ్ఖం, +వీ%: సబ్ స్క్రిప్షన్ స్టేటస్, జీఎంఎబెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ %ఖూ% సబ్‌స్క్రిప్షన్ స్టేటస్ 2వ రోజున ఇప్పటివరకు 16.10 రెట్లుగా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 27.56 రెట్లు, ఎన్ఐఐ పోర్షన్ 4.66 రెట్లు సబ్‌స్క్రయిబ్ అయింది.

పదేళ్లు మదుపు చేస్తేనే లాభాలు

వైవిధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

'ఆర్థిక లక్ష్యాలను సాధించాలంటే తప్పని సరిగా పెట్టుబడులు పెట్టాల్సిందే. ఎంత మొత్తంతో మదుపు ప్రారంభిస్తున్నామన్నది కాదు..

ఎన్నాళ్లు కొనసాగిస్తున్నా మన్నదే ప్రధానం. స్వల్పకాలంలో మార్కెట్ దిద్దుబాట్లను పట్టించుకోవద్దు' అని సూచిస్తున్నారు ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎ.బాలసుబ్రమణియన్. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల తీరుతెన్నులు, మదుపరులు ఏం చేయాలన్న విషయాలపై ఆయన ఇస్తున్న సూచనలు 'సిరి' పాఠకుల కోసం..

- ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎ.బాలసుబ్రమణియన్

స్టాక్ మార్కెట్ సూచీలు కొత్త గరిష్ఠాలకు చేరుకున్నాయి. దీన్ని ఎలా విశ్లేషిస్తారు?

భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటోంది. కంపెనీల ఆదాయాలు బలంగా కొనసాగుతూనే ఉన్నాయి. మార్కెట్‌కు ఇవి మూలాధారాలు. అందుకే, ప్రస్తుతం సూచీల్లో వృద్ధి కనిపిస్తోంది. ఈక్విటీల్లోకి దేశీయ పెట్టుబడిదారుల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. వీటికి అంతర్జాతీయ పెట్టుబడులూ కలుస్తున్నాయి. రాబోయే కాలంలో కొంత అస్థిరత కనిపించే అవకాశాలను తోసిపుచ్చలేం. కానీ, ఇది అంత ప్రతికూల ప్రభావాన్ని చూపకపోవచ్చు.ఈ స్థాయిలోనూ మార్కెట్‌లో మదుపరులు పెట్టుబడి పెట్టేందుకు మంచి తరుణమేనా?

మార్కెట్‌లో ఎప్పుడు పెట్టుబడి పెడుతున్నామన్నది ముఖ్యం కాదు. ఎంత సమయం కొనసాగుతున్నామన్నదే ఎప్పుడూ విజయాన్ని అందిస్తుంది. మార్కెట్ ఎప్పుడూ కొన్ని దశల్లో ఉంటుంది. పతనం, వృద్ధి అనేది ఇక్కడ సర్వసాధారణం. కనీసం 5 ఏళ్లకు మించి పెట్టుబడులు కొనసాగించాలి. 10 ఏళ్ల దీర్ఘకాలానికి మదుపు చేసినప్పుడే మంచి లాభాలు ఆర్జించేందుకు అవకాశాలు అధికంగా ఉంటాయన్న సంగతిని మదుపరులు గుర్తుంచుకోవాలి. భారతీయ ఆర్థిక వ్యవస్థ బలమైన మూలాల్ని మర్చిపోవద్దు. దీర్ఘకాలిక పెట్టుబడుల్లో ఈక్విటీలు ఎప్పుడూ ప్రత్యేకమే. పెట్టుబడిదారులు స్వల్పకాలిక లాభాల కోసం చూడకుండా, సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగినప్పుడే మంచి ఫలితాలు అందుకోవచ్చు.ప్రస్తుత భౌగోళిక, రాజకీయ పరిస్థితులు మార్కెట్‌ను ఏ మేరకు ప్రభావితం చేసే అవకాశాలున్నాయి?ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ఎప్పుడూ భౌగోళిక, ఆర్థిక అస్థిరతలు ప్రమాదంగానే ఉంటాయి. స్థానికంగా మాత్రమే ప్రభావం చూపే అంశాలకు మార్కెట్లు పెద్దగా స్పందించవు. వీటి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. కొన్ని పరిస్థితుల్లో సూచీల్లో దిద్దుబాటు కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు పెట్టుబడి అవకాశాన్ని మార్కెట్ ఇచ్చిందని గమనించాలి.

ఐపీఎల్ తరహాలో టీ10 లీగ్.

ప్లాన్ చేస్తున్న బీసీసీఐ

16 సీజన్ల పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను (ఐపీఎల్) విజయవంతంగా నిర్వహించిన అనంతరం భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) మరో కొత్త లీగ్‌ను నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది.

ఈ లీగ్‌ను కూడా ఐపీఎల్ తరహాలోనే భారీ ప్రణాళికతో రూపొందించాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ లీగ్‌ను టీ20 ఫార్మాట్‌లో కాకుండా టీ10 ఫార్మాట్‌లో నిర్వహించాలని బీసీసీఐ పెద్దలు అనుకుంటున్నారట.

ఇందుకు సెప్టెంబర్-అక్టోబర్ మాసాలను పరిశీలిస్తున్నట్లు వినికిడి. భారత్‌తో పాటు విదేశాల్లోనూ ఈ రెండు నెలల్లో పెద్ద టోర్నీలేవీ లేకపోవడంతో సెప్టెంబర్-అక్టోబర్ మాసాలయితే కొత్త లీగ్ నిర్వహణకు అనువుగా ఉంటాయని బీసీసీఐ పెద్దల చర్చించినట్లు తెలుస్తుంది. కొత్త టీ10 లీగ్ ఆలోచన ఆరంభ దశలోనే ఉన్నప్పటికీ స్పాన్సర్‌షిప్‌ల కోసం బడా కంపెనీలు ఎగబడుతున్నట్లు సమాచారం. కొత్త లీగ్ ప్రతిపాదనను బీసీసీఐ కార్యదర్శి జై షా లేవనెత్తగా బీసీసీఐ పెద్దలందరూ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తుంది.కాగా, బీసీసీఐ ఆధ్వర్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008లో పరుడు పోసుకున్న విషయం తెలిసిందే. అప్పటినుంచి క్యాష్ రిచ్ లీగ్ నిరంతరాయంగా 16 సీజన్ల పాటు విజయవంతంగా సాగింది. తదుపరి సీజన్ (2024) సన్నాహకాలు కూడా ఇదిరవకే ప్రారంభమయ్యాయి. ఈ సీజన్‌కు సంబంధించిన వేలం ఈనెల 19న దుబాయ్‌లో జరుగనుంది.

12మంది ఆటగాళ్ల కోసం వేలంలోకి..

కోల్‌కతా నైట్ రైడర్స్ స్కెచ్ అదుర్స్ అంటోన్న నెటిజన్స్..



ఐపీఎల్ 2024 వేలం కోసం కోల్‌కతా ఫ్రాంచైజీ సిద్ధమవుతోంది. వేలంలో ఎక్కువ సంఖ్యలో ఆటగాళ్లను కొనుగోలు చేయాలనే ఒత్తిడిలో కేకేఆర్ ఫ్రాంచైజీ ఉంది.

ఇతర జట్లు 6 నుంచి 8 మంది ఆటగాళ్లు కావాల్సి ఉండగా, కోల్‌కతా నైట్ రైడర్స్ టీం మాత్రం ఏకంగా 12 మంది ఆటగాళ్లను ఎంచుకోవాల్సి ఉంది. ఈ ఖాళీ స్లాట్‌లను భర్తీ చేసేందుకు కేకేఆర్ వద్ద పర్స్‌లో రూ. 32.7 కోట్లు మాత్రమే ఉన్నాయి.

ఈసారి కోల్‌కతా ఫ్రాంచైజీ తన జట్టు నుంచి మొత్తం 12 మంది ఆటగాళ్లను విడుదల చేసింది. వీరిలో అత్యధిక సంఖ్యలో ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేకేఆర్ ఈ వేలంలో ఎక్కువ మంది ఫాస్ట్ బౌలర్లను టార్గెట్ చేయాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

తన జట్టు నుంచి లాకీ ఫెర్గూసన్, శార్దూల్ ఠాకూర్, టిమ్ సౌథీ, ఉమేష్ యాదవ్ వంటి స్టార్ ఫాస్ట్ బౌలర్లను తొలగించింది. ప్రస్తుతం జట్టులో ఆండ్రీ రస్సెల్, వైభవ్ అరోరా తప్ప మంచి ఫాస్ట్ బౌలర్ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో డిసెంబర్ 19న జరిగే వేలంలో కనీసం నలుగురైదుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లను జట్టులో చేర్చుకోవాల్సిన ఒత్తిడి కేకేఆర్ ఫ్రాంచైజీపై నిలిచింది.

ఇక్కడ మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, గస్ అట్కిన్సన్, గెరాల్డ్ కోయెట్జీ, డేవిడ్ విల్లీ, క్రిస్ వోక్స్ వంటి విదేశీ ఫాస్ట్ బౌలర్లపై దృష్టి పెట్టవచ్చు. జట్టులో ఇద్దరు, ముగ్గురు భారత ఫాస్ట్ బౌలర్లను కూడా చేర్చుకోవాల్సి ఉంటుంది. హర్షల్ పటేల్ లాంటి బౌలర్లను ఈ లిస్టులో ఉండొచ్చు.

బ్యాటింగ్ విభాగంలో కేకేఆర్ కాస్త సమతూకంగా కనిపిస్తున్నాడు. అయితే, ఇక్కడ కూడా ఒకరిద్దరు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్స్ కొరత ఉంది. ఇటువంటి పరిస్థితిలో, కోల్‌కతా ఫ్రాంచైజీ వేలంలో కొంతమంది మంచి బ్యాట్స్‌మెన్స్‌పై కూడా దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇక్కడ, %ఖఖ=% విదేశీ బ్యాట్స్‌మెన్‌లలో ఒకటి లేదా ఇద్దరు కీలక పేర్లను లక్ష్యంగా చేసుకుని, వేలంలోకి అడుగుపెట్టే వీలుంది.

రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబితా: నితీష్ రాణా, రింకూ సింగ్, రహ్మానుల్లా గుర్బాజ్, శ్రేయాస్ అయ్యర్, ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్, అనుకూల్ రాయ్, సునీల్ నరైన్, వైభవ్ అరోరా, హర్షిత్ రానా, సుయాష్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జాసన్ రాయ్.

రిలీజ్ చేసిన ఆటగాళ్ల జాబితా: షకీబ్ అల్ హసన్, లిటన్ దాస్, ఆర్య దేశాయ్, నారాయణ్ జగదీసన్, మన్‌దీప్ సింగ్, కుల్వంత్ ఖేజ్రోలియా, శార్దూల్ ఠాకూర్, లాకీ ఫెర్గూసన్, ఉమేష్ యాదవ్, టిమ్ సౌతీ, జాన్సన్ చార్లెస్ , డేవిడ్ విస్.

చరిత్ర సృష్టించిన

కుల్దీప్..

ప్రపంచంలోనే తొలి బౌలర్‌గా

జోహన్నెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20లో టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అదరగొట్టాడు. తన స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్టును కుప్పకూల్చాడు.

ఈ మ్యాచ్‌లో 2.5 ఓవర్లు బౌలింగ్ చేసిన కుల్దీప్.. 17 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో కుల్దీప్‌కు ఇవే అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. టీ20ల్లో కుల్దీప్‌కు రెండో ఫైవ్ వికెట్ల హాల్.

అంతేకాకుండా గురువారం(డిసెంబర్ 14) కుల్దీప్ యాదవ్ 29వ వసంతంలోకి అడుగుపెట్టాడు. తద్వారా కుల్దీప్ ఓ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. వరల్డ్ టీ20 క్రికెట్‌లో పుట్టిన రోజున అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన బౌలర్‌గా రికార్డులకెక్కాడు. అదే విధంగా టీ20ల్లో సేనా దేశాల్లో(దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ ,ఆస్ట్రేలియా) రెండు సార్లు ఐదు వికెట్లు ఘనత సాధించిన తొలి భారత స్పిన్నర్‌గా కూడా కుల్దీప్ నిలిచాడు

గుంటూరు కారం సినిమా పాట రగడ

రామజోగయ్యను ఆడుకున్న నెటిజన్లు

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న సినిమా 'గుంటూరు కారం' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.సంక్రాంతి బరిలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం మేకర్స్ ప్రమోషన్స్‌ని కూడా మొదలెట్టారు. ఊహించని విధంగా షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా.. సంక్రాంతికి రావడం పక్కా అనేలా సిద్ధమవుతోంది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి విడుదలైన సెకండ్ సింగిల్ మాత్రం.. భారీగా ట్రోలింగ్‌కు గురవుతోంది. 'గుంటూరు కారం'కు సంబంధించి మొదట విడుదలైన 'థమ్ మసాలా' సాంగ్ అందరినీ అలరించింది. అదే ఊపులో సెకండ్ సింగిల్‌కు సంబంధించి విడుదలకు ముందు చేసిన హడావుడి.. సాంగ్‌పై భారీగా అంచనాలను పెంచేసింది. తీరా.. సాంగ్ విడుదలైన తర్వాత ఫ్యాన్స్ అంతా నిరాశకు లోనవుతున్నారు. అందుకు కారణం.. విడుదలకు ముందు చేసిన హడావుడంత గొప్పగా లేకపోవడమే. థమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం.. ఏదీ ఫ్యాన్స్‌కు నచ్చలేదు. అంతే సోషల్ మీడియా వేదికగా.. థమన్‌ని, రామ్‌జోని ఫ్యాన్స్ ట్రోలింగ్ మొదలెట్టారు. ఈ ట్రోలింగ్‌పై అసహనం వ్యక్తం చేసిన రామజోగయ్య శాస్త్రిని మరింతగా ఫ్యాన్స్ టార్గెట్ చేయడంతో చేసేది లేక.. ట్విట్టర్‌కు రామజోగయ్య బై బై చెప్పేశారు. వాస్తవానికి 'ఓ మై బేబీ' అంటూ మహేష్ బాబు, శ్రీలీల మధ్య వచ్చిన ఈ పాటలో.. సూపర్ స్టార్ గత సినిమాలకు లింక్ అయ్యేలా రామజోగయ్య సాహిత్యాన్ని అల్లారు. కానీ ట్యూన్ క్యాచీగా లేకపోవడంతో.. లిరిక్స్ కూడా పెద్దగా శ్రోతలకు ఎక్కలేదు. . అసలు ఇది పాటేనా ఏం ఊహించుకుని రాస్తున్నారు.. ఆ ఇంగ్లీష్ పదాలేంటి? హీరో ఎవరని అనుకుంటున్నారు ఇంత చెత్త పాట ఇంత వరకు వినలేదు అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా భగ్గుమన్నారు. ఫ్యాన్స్ చేస్తున్న ట్రోలింగ్‌పై స్పందించిన రామజోగయ్య శాస్త్రి.. ప్రతివాడూ మాట్లాడే వాడే... రాయి విసిరే వాడే. అభిప్రాయం చెప్పేదానికి ఒక పద్ధతి ఉంటుంది. పాట నిడివి తప్ప నిన్నటి పాటకు ఏం తక్కువైందని.. మీకన్నా ఎక్కువ ప్రేమే మాక్కూడా.. అదే లేకపోతే, ప్రేమించకపోతే మా పని మేం గొప్పగా చెయ్యలేం... తెలసుకుని ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడండి అంటూ ఫ్యాన్స్‌కి వార్నింగ్ ఇచ్చినట్లుగా ట్విట్టర్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రామజోగయ్య శాస్త్రిపై నెటిజన్లు ఒక రకంగా యుద్ధమే మొదలెట్టారు. ఈ యుద్దాన్ని తట్టుకోవడం రామ్‌జో వల్ల కాలేదు. అందుకే 'మీకో దండంరా నాయనా' అనేలా ట్విట్టర్ అకౌంట్ మూసేసి.. ముగింపు పలికారు.

సలార్‌లో ఆసక్తి కలిగిస్తున్న జాంబీ ఫైట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం సలార్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 22న విడుదల కానుంది. మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ రూమర్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఒక జాంబీ ఫైట్ ఉందని తెలుస్తుంది. వందలాది జాంబీలు మూకుమ్మడిగా కలిసి దేవ మీద దాడి చేస్తే.. వాటిని ప్రభాస్ ఊచకోత కోస్తాడని.. ఈ ఒక్క సీక్వెన్స్ సలార్ సినిమాకే హైలెట్‌గా ఉంటుందని ఈ మూవీకి డబ్బింగ్ చెప్పిన టాలీవుడ్ సినీయర్ నటుడు తెలిపాడు. దీంతో అసలు ప్రశాంత్ నీల్ ఏం ప్లాన్ చేశాడో అన్న ఊహే గూస్ బంప్స్ తెప్పిస్తుంది. ఇక ఈ సీన్ వల్లే సినిమాకు ఎ సర్టిఫికేట్ వచ్చినట్లు సమాచారం. ఇక దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది. మరోవైపు ఇటీవలే సలార్ ఫస్ట్ సింగిల్ సూరీడే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. సూరీడే గొడుగు పట్టి.. వచ్చాడే భుజం తట్టి చిమ్మ చీకటిలో నీడలా ఉండెటోడు.. అంటూ సాగుతున్న ఈ పాట సలార్, వరద రాజ మన్నార్ స్నేహం నేపథ్యంలో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేసిన సూరీడే లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది టౌన్ నిలుస్తోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్విరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్విరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

బబుల్‌గమ్ ట్రైలర్ లాంఛ్



పాపులర్ యాంకర్ సుమ కనకాల కుమారుడు రోషన్ కనకాల హీరోగా ఎంట్రీ ఇస్తున్న చిత్రం బబుల్‌గమ్ . రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన బబుల్‌గమ్ ప్రీ లుక్ పోస్టర్, సాంగ్స్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం బబుల్‌గమ్ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. నా డెస్టినీలో ఏం రాసిపెట్టిందో నాకు తెల్వదు. కానీ నచ్చినట్టు మార్చుకుంటా.. కావాల్సింది లాక్కొని తెచ్చుకుంటా.. అంటూ హీరో చెప్పే డైలాగ్స్ షురూ అయింది ట్రైలర్. ఎవడు పడితే వాడు చేతులేశాడనుకో.. చేతులు నరికేస్తానంటున్నాడు రోషన్. హీరోహీరోయిన్ల డిఫరెంట్ లవ్ ట్రాక్‌తో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ప్రేమ బబుల్ గమ్ లాంటిది.. మొదట్ల తీయగుంటది.. తర్వాత అంటుకుంటది.. షూస్ కింద, థియేటర్లల్ల సీట్ల కింద అంత ఈజీ కాదురరేయ్ పండవెట్టేస్తది.. అంటూ సాగే డైలాగ్స్‌తో సాగుతున్న బబుల్ గమ్ టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. బబుల్‌గమ్‌లో ప్రీ లుక్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు సూపర్ రొమాంటిక్ మూడ్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తుండగా.. సురేశ్ రగుతు సినిమాటోగ్రాఫర్. క్షణం, కృష్ణ అండ్ హిజ్ లీల సినిమాల తర్వాత రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు బాగానే ఉన్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 29న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ-మహేశ్వరి మూవీస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

తెలుగులో హిట్టు కొడుతున్నా.

నేచురల్ స్టార్ నాని ఈ మధ్యకాలంలో సినిమా సినిమాకి వ్యత్యాసం చూపిస్తూ కొత్త కథలతో వరుస సక్సెస్ లు అందుకుంటున్నాడు. అతని కెరియర్ పరంగా చూసుకున్న ఫెయిల్యూర్స్ చాలా తక్కువ ఉంటాయి. దీనికి కారణం ఎక్కువగా యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే కథలని ఎంపిక చేసుకోవడమే. రీసెంట్ గా హాయ్ నాన్న సినిమాతో మరో హిట్ ని నాని తన ఖాతాలో వేసుకున్నాడు. నాని శ్యామ్ సింగరాయ్, అంటే సుందరానికి, దసరా, హాయ్ నాన్న సినిమాలు తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా రిలీజ్ అవుతున్నాయి. అయితే తెలుగులో సక్సెస్ అందుకొని ప్రేక్షకులని మెప్పిస్తొన్న ఈ సినిమాలు ఇతర భాషలలో మాత్రం ఆశించిన స్థాయిలో రీచ్ కావడం లేదు. ప్రమోషన్స్ గట్టిగానే చేస్తోన్న ప్రేక్షకులని థియేటర్స్ వరకు రప్పించుకోలేకపోతున్నాడు. దీనికి భిన్నంగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మాత్రం తన ఫ్లాప్ సినిమాలతో కూడా ఇతర భాషలలోకి బాగా రీచ్ అయ్యాడు. ఒకప్పుడు నాని హీరోగా చేసిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో విజయ్ దేవరకొండ ఫ్రెండ్ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇక విజయ్ గీతాగోవిందం సినిమా తెలుగుతో పాటు తమిళంలో కూడా మంచి హిట్ అయ్యింది. డియర్ కామ్రేడ్ తెలుగు, తమిళ్ భాషలలో రిలీజ్ చేశారు. పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. లైగర్ సినిమాతో పాన్ ఇండియా లెవల్ లో ట్రై చేశాడు. ఈ సినిమా ప్రమోషన్స్ టైం లోనే విజయ్ కి నార్త్ దానికి తగ్గట్లుగానే మూవీకి కూడా సాలిడ్ ఓపెనింగ్స్ వచ్చాయి.

నా 21 ఏళ్ల కెరీర్‌లో బెస్ట్ డైరెక్టర్

ప్రశాంత్ నీల్‌పై ప్రభాస్ కామెంట్స్

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ సలార్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. తొలిపార్ట్ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నారు మేకర్స్. సలార్ మరో వారంలో సందడి చేయనుండటంతో ప్రభాస్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు తెగ వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ..ప్రశాంత్ నీల్ నా 21 ఏండ్ల కెరీర్‌లో ఉత్తమ డైరెక్టర్ అని చెప్పుకొచ్చాడు. గత 21 ఏండ్లలో నాకు ఒక్కసారి కూడా ఇలాంటి ఆలోచన రాలేదు. కేవలం నెలలోనే మేమిద్దరం చాలా క్లోజ్ అయ్యాం. ప్రశాంత్‌నీల్‌తో భారీ కమర్షియల్ సినిమా చేస్తున్నానని చెప్పాడు ప్రభాస్.

ఇటీవలే సలార్ ఫస్ట్ సింగిల్ సూరీడే లిరికల్ వీడియో సాంగ్‌ను లాంఛ్ చేశారు మేకర్స్. సూరీడే గొడుగు పట్టి.. వచ్చాడే భుజం తట్టి చిమ్మ చీకటిలో నీడలా ఉండెటోడు.. అంటూ సాగుతున్న ఈ పాట సలార్, వరద రాజ మన్నార్ స్నేహం నేపథ్యంలో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేసిన సూరీడే లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది టౌన్ నిలుస్తోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్విరాజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.